# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ బుధవారం 15-09-2021 సంపుటి : 17 సంచిక : 138 పేజీలు : 12 రూ॥ 5.00


## 24 గంటల్లో 336 కొత్త కేసులు



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 76,481 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 336 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 6,62,202కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవది లో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటివరకు రాష్ట్రంలో 3,898 కొవిడ్‌కు బలయ్యారు. ఒక్కరోజు వ్యవధిలో 306 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,53,022కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 5,282 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

## పట్టుకుంటే 10లక్షలు



**హైదరాబాద్,నేటిధాత్రి:** సైదాబాద్‌లో ఆరేళ్ల బాలికపై హత్యాచర ఘటనలో నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేసిన పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిందితుడ్ని పట్టించిన వారికి రూ.10లక్షలు రివార్డు ఇస్తామని ప్రకటించారు. నిందితుడి ఆచూకీ తెలిసిన వారు 94906 16366 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మధ్య కాలంలో హైదరాబాద్ పోలీసులు ఇంత మొత్తంలో రివార్డు ప్రకటించిన దాఖలాలు లేవు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఈ కేసులో పోలీసులు 10 బృందాలుగా ఏర్పడి నాలుగు రోజులుగా నిందితుడి కోసం

2లో..

# వరి సాగాల్సిందే !

# దొడ్డొడ్లు కొనాల్సిందే !!




- తెలంగాణ కొట్లాడిందే సాగుకోసం!
- తెలంగాణ చెరువులు నిండిందే వ్యయసాయం కోసం!
- కాళేశ్వరం కట్టిందెవరి కోసం...?
- రైతుబంధు ఇస్తుందే పంటల కోసం!
- తెలుగు ప్రజలు తినేదే అన్నం...దేశంలో కూడా సగం ఇదే!
- సర్ అర్ధర్ కాటన్ ఆత్మ గోషిస్తుందేమో!
- సన్నాల సాగు వ్యయభారం...అధిక దిగుబడి కష్టం!
- పెట్టుబడి,లాభం అల్లికి అల్లి సున్నకు సున్నా...
- ఉత్తరాధిలో గోదుమ వద్దని అనగలరా..?
- కరువు రోజులు మర్చిపోయరా..?
- ఆహార భద్రత అంత పుష్టికరంగా వుందా?
- మన దేశమే వ్యవసాయిక దేశం!
- తెలుగు నేలల స్వభావాన్ని బట్టే పంటల సాగు
- కొత్త సాగులంటే రైతుకు పరీక్షే...పంటలకు శిక్షే..

**హైదరాబాద్,నేటిధాత్రి:** మన అమ్మ అన్న పూర్ణ, మన అన్న దానకర్ణ, మన భూమి వేద భూమిరా తమ్ముడూ...అని ఓ నలభై ఏళ్లక్రితం వచ్చిన పాట. తెలుగు నేల అంటే అన్నపూర్ణ. అలాంటి తెలుగు రాష్ట్రాలు పండించేది వరి. ఆ పంటే వద్దంటే రైతులు ఏం పండించాలి? రైతు కూడా సరిగ్గా నాలుగు మెతుకులు పట్టుకొని నాలుగు వేళ్లు నోట్లో పెట్టుకోలేని రోజుల నుంచి నేడు అందరూ అన్నం తినేదాకా వచ్చారంటే అది తెలుగు రైతు పుణ్యమే.మరి అలాంటి రైతుకూడా ఆకలికి విలవిలలాడిన రోజులు కూడా తెలుగునేలపై అనేకం వున్నాయి. రైతుకు తిండి లేకపోతే ఎలా? అని అన్నపూర్ణగా కొలువబడే ఆంధ్రదేశంలో ఆకలి ఆరాటం వుండద్దని రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం అమలు చేసిన సందర్భం. నీరు లేక సాగు సాగక తెలంగాణ రైతు సాగించి ఆక్రోశమే తెలంగాణ ఉద్యమం. అటు, ఇటు రెండు జీవ నదులు పారుతున్నా, తెలంగాణ ఎడారిగా మారి, రైతు అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వేసిన రోజలనుంచి పుట్టిందే తెలంగాణ పోరాటం. అలాంటి తెలంగాణ సాధించుకొని ఏడేళ్లలో తెలంగాణ నేల తల్లి నీటి సవ్వుడుల్లో తేలియాడుతోంది. గలగల పారే నీటి సవ్వడుల, సురగల్లో తానమాడుతోంది. ఏ వల్లె చూసినా వ చ్చని మాగాణమౌ తోంది. జలసిరులు సయ్యాట లాడుతుంటే, వరి వద్దంటే రైతు ఏంచే యాలి? నీళ్లు, నిధు లు, నియా మకాలలో నీళ్లదే మొదటి ప్రాధా న్యత. ప్రపంచ చరి త్రలోనే నాలుగేళ్లలో కాళేశ్వరం పూర్తయిం ది. పాలకుడు కేసీఆర్ చిత్తశుద్దికి నిలువెత్తు చరిత్ర కాళేశ్వరానిది. తెలంగాణ నిండా నీటి సిరులు నిండు తుంటే, వరి పంట వద్దంటే ఎలా? మిషన్ కాకతీయతో ఒట్టిపోయిన చెరువులు, మళ్లీ నీటి చెలిమలయ్యాయి. నీటిఅలలు కళకళలాడుతూ, అటు ఊరికి, ఇటు సాగుకి, చేపల పెంపకానికి, భూగర్భ జలాల మట్టాలు పెరిగాయి. సాగు విస్తీర్ణం పెంచుకున్నామని గర్వంగా చెప్పుకునే సమయంలో వరి వద్దనే మాట ఎందుకొచ్చింది? పండిస్తే సన్నాలే అంటే మన భూముల రకాలను బట్టి, మన పంటల తీరును బట్టి, నీటి తీరువాను బట్టి, వాతావరణ పరిస్థితిని బట్టి పంటలు పండుతాయే! గాని ఏది పడితే అది పండించాలంటే కుదరదు. అసలు వ్యవసాయమే ప్రకృతితో జూదమనుకుంటే, పాలకులు పాచికలు విసురుతామంటే ఎలా? అసలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భూముల రకాలు ఏమిటి? వాటిలో పండాల్సిన పంటలేమిటి? పాలకుల నిర్ణయాలు ఏమిటి? ఎక్కడైనా పొంతనుందా?

### హరిత విప్లవం కోసం...ఆనాడు హరితానికి కోత నేడు?:

ఒకనాడు దేశ వ్యాప్తంగా వచ్చిన కరువు కాటకాలు తెలిసిందే. అప్పుడు కేవలం మన దేశ జనభా 35 నుంచి 50 కోట్లు మాత్రమే. కాని ఇప్పుడు 130 కోట్లు. నాడు చెరువుల్లో మట్టిని తెచ్చుకొని నీళ్లు కలుపుకొని తిన్న రోజులు విన్నాం. ఆకలికి తాళలేక ఆకులు అలములు తిన్నారని పెద్దలు చెబుతుంటే అయ్యో! అనుకున్నాం. దేశంలో హరిత విప్లవం తెస్తే,తప్ప జనం బతకలేరు...అన్న స్థాయినుంచి ధాన్యం పుష్కలంగా వుంది, సాగు వద్దనే రోజులు మన దేశంలో వున్నాయా? నిజంగా ఆ రోజు వచ్చిందా? ఉత్తరాధిలో గోధుమకు లేని ఇబ్బంది, దక్షిణాదిలో వరికెందుకు? ఉత్తరాధిలో గోధుమ విస్తీర్ణం తగ్గిస్తే, దక్షిణాదినుంచి వెళ్లే బియ్యం తినడం అక్కడ కూడా అలవాటు చేసుకుంటారు. తెలుగురాష్ట్రాలలో పంటలంటే ఓ పండగ. ధాన్యాలు ఇంట చేరే కాలమంతా పర్వదినం. తెలుగు రాష్ట్రాలలో వ్యవసాయమే పెద్ద పెండగ. రైతుకు ఇది వృత్తే కాదు, బతుకు చిత్రం కూడా. జీవన గమనం. అలాంటి వరిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం వుంది. అది చేయడం మానేసి దక్షిదాది రైతులకు ఎంతో ఇష్టంగా, ప్రేమగా పండించుకునే ఆహార పంట వరిని పండిచ్చొదంటే అది ఆహారఉత్పత్తికే గొడ్డలి పెట్టుగా మారుతుంది?

### కోళ్లు తినే దానా మక్కలకు ధర వుండదు...కోడి ధర మాత్రం ఎంతైనా పెంచుకోవవచ్చు?

కోళ్లు తినమంటున్నారు. మక్కలు కొనమంటున్నారు. ఇదేం లెక్క. మక్కలు ఎక్కువైతే కొనుగోలు పెరిగితే, కోళ్ల వ్యాపారం మరింత పెరగుతుంది. కోళ్ల పెంపకమై ఫౌల్ట్రీ కూడా వ్యవయసాయమే అయినప్పుడు, కోడి ధర మాత్రం ఫౌల్ట్రీ

2లో..

## జీఎస్టీలోకి డీజిల్ ,పెట్రోల్..?

- 17న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం
- అందరి చూపు సమావేశంపైనే..




**దిల్లీ ,నేటిధాత్రి:** గత కొంతకాలంగా ప్రచారంలో ఉన్న పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 17న శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం లఖ్‌నవూలో జరగనుంది. ఈ కీలక సమావేశంలో పెట్రో ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే అంశం పరిశీలించే యోచనలో కేంద్రం ఉన్నట్టు సమాచారం. చమురుపై కేంద్రం, రాష్ట్రాలు విధిస్తున్న పన్నుల అంశంతో పాటు పెట్రోలియం ఉత్పత్తులపై పన్ను

2లో..

## 'వరి వేస్తే ఉరే' అని సీఎం అంటే ఎలా...?

### కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



2లో..

**హైదరాబాద్,నేటిధాత్రి:** నదీజలాలను వాడుకొని ఆహార ధాన్యాలను పెంచుకోవాలని అనుకున్నాం. రెండు జీవనదులపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని సీఎం అన్నారు. ఇప్పుడేమో.. వరి వేస్తే ఉరే అని స్వయంగా సీఎం అంటే ఎలా..అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద భట్టి

# బండికి కేటీఆర్ సవాల్

- కేంద్రానికి పన్నులు రూ.2.72 లక్షల కోట్లు కడితే ఇచ్చింది రూ. 1.42 లక్షల కోట్లే
- నిధుల విషయంలో నేను చెప్పింది నిజం కాకపోతె రాజీనామా చేస్తా
- నిరూపించకపోతే బండి చేస్తాడా..?
- అభివృద్ధి 7 ఏళ్ళలో చేసి చూపాం
- తెలంగాణకు ద్రోహం చేస్తున్న ప్రధాని మోదీ
- గద్వాల్ పర్యటనలో మంత్రి కేటీఆర్



2లో..

**గద్వాల,నేటిధాత్రి:** ఆరున్నరేళ్లలో రాష్ట్రం నుంచి కేంద్రానికి రూ.2.72 లక్షల కోట్లు వెళ్లాయి. రాష్ట్రానికి కేంద్రం రూ.1.42 లక్షల కోట్లు మాత్రమే ఇచ్చింది. ఇది నిజం కాకపోతే నేను రాజీనామా చేస్తాను. బండి సంజయ్ ఎంపీ పదవికి రాజీనామా చేస్తారా?" అని మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**కరీంనగర్ జిల్లా(జమ్మికుంట),నేటిధాత్రి:** రాష్ట్రంలోని అన్ని వర్గాలలోని పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించాడని. ఆ దిశలోనే అన్ని వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాడని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో గౌడ కులస్తుల కోసం రేణుక ఎల్లమ్మ గుడికి 27 లక్షలు కేటాయించగా పనులను ప్రారంభించారు. మహిళలకు రూపాయలు 2 కోట్ల 34 లక్షలు విలువ చేసే వడ్డీ రాయితీ చెక్కులను జమ్మికుంట కొత్త వ్యవసాయం మార్కెట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పంపిణీ చేశారు. ఏంపీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన చేనేత కార్మికుల కోసం ఒక కోటి ఎనభై ఎనిమిది లక్షల 5 వేల 610 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, మీ కోరిక మేరకు 27 లక్షలతో రేణుక ఎల్లమ్మ దేవాలయానికి శంఖుస్థాపన చేసుకున్నాం అన్నారు. గీత కార్మికుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కల్లు డిపోలు పునరుద్ధరించడం వల్ల మరో లక్ష మంది దానిపై ఆధారపడి బతుకుతున్నారన్నారు. గీత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ అందజేస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఏడేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. కేసులు పెడతామని బెదిరించేవారు.... వేధింపులు ఉండేవి... అవన్నీ ఇప్పుడు ఉన్నాయా.. ఆఫీ సుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా కల్లు డిపోలను రెన్యువల్ చేస్తున్నాం అని తెలిపారు. కొత్త నీరా పాలసీ తెచ్చాం.. కూల్




- ప్రజల ఆర్థిక అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి
- 7 ఏళ్లలో గౌడ్‌లపై ఒక్క కేసు నమోదు కాలేదు
- రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో నీరా పాలసీ తీసుకోస్తాం
- నేత కార్మికులకు సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధం
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు

2లో..

# బ్రూణహత్యలతో కోట్ల సంపాదన..?



- నకిలీ డాక్టర్ సహకారంతో ఓ ముఠా ఘనకార్యం
- గతంలోనూ ఇదే తరహా అక్రమాలు
- అప్పట్లో పట్టుబడినా పద్ధతి మార్చుకోని నకిలీ హోమియో
- అక్రమార్జనే ధ్యేయంగా వైద్యవిరుద్ధ కార్యక్రమాలు
- సంవత్సరాలుగా దందా సాగుతున్నట్లు అనుమానాలు..?
- పోలీసుల చేతిలో కీలక ఆధారాలు...లావాదేవిల వివరాలు
- నగరంలో గుట్టుగా మరిన్ని కేంద్రాలు...?
- అధికారులు దృష్టిసారిస్తే బహిర్గతమయ్యే అవకాశాలు

**వైద్య విభాగం( హన్మకొండ జిల్లా),నేటిధాత్రి:** కడుపులో బిడ్డలను కడుపులోనే కడతేర్చి కోట్ల రూపాయలను సంపాదిస్తున్నారు ఆధునిక నరహంతకులు. వైద్య వ్యవస్థ ముసుగులో సాగుతున్న ఈ దందా గుట్టుగా సాగుతుందని అధికారులు చేతులు దులుపుకుంటున్నప్పటికి ఈ ఆకృత్యాలకు పరోక్షంగా సహకరిస్తున్నామన్న విషయాన్ని గుర్తించలేకపోతున్నారా అనే సందేహాలు అందరిలో కలుగు తున్నాయి. నగరం నడిబొడ్డున దర్జాగా ఓ సాధారణ వ్యక్తి క్లినిక్ పేర ఓ దుకాణం తెరిచి ఇంతటి దుర్మార్గపు కార్యక్రమాన్ని దర్జాగా నిర్వహిస్తున్నప్పటికి ఇంతకాలం గుర్తించకుండా ఉండకపోవడం అధికారుల విధి నిర్వహణకు అద్దం పడుతున్నది. కుటుంబంతో కలిసి రూంలో ఉంటామని మాయమాటలతో రూం తీసుకుని పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాల నుండి సంబంధాలను ఏర్పాటు చేసుకుని మహిళలను రప్పిస్తూ చట్ట విరుద్ధ పరీక్షలు , అబార్షన్లను ఓ నకిలీ డాక్టర్‌తో

2లో..

## కేటీఆర్ తుపాకి రాముడు



**మెదక్,నేటిధాత్రి:** తనపై, బీజేపీపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "కేటీఆర్ ఓ తుపాకీ రాముడు.. అతని మాటలు ఎవరు

2లో..

# ఎన్ని ఆత్మహత్యలైతే స్పందిస్తారు

- హనుమకొండలో షర్మిళ నిరుద్యోగ దీక్ష
- నిరుద్యోగ సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు : షర్మిళ



**హనుమకొండ,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ఎంతమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే సర్కారు స్పందిస్తుందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా.. ఎందుకు భర్తీ చేయడం లేదని నిలదీశారు. నిరుద్యోగులకు సంఘీభావంగా ఆమె ఇవాళ హనుమకొండలో నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడారు. తాను పది వారాలుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేదని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగుతా యని ఆమె స్పష్టం చేశారు. అంతకు

2లో..

# వరి సాగాల్సిందే! దొడ్డొడ్లు కొనాల్సిందే!!

మొదటిపేజి తరువాయి

నిర్వాహకులు నిర్ణయిస్తారు. కాని కోళ్లు మేసే దాన మాత్రం ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఎంత బాగుంది. మన ప్రభుత్వాల నిర్వాకం. మక్క రేటు తగ్గించి కొన్నప్పుడు కోడి రేటు తగ్గాలి కదా? మరి కోడిరేట రోజు రోజుకు ధరపెరిగిపోతోంది. ఐదేళ్ల కింద కోడి కిలో రూ.60 నుంచి వంద. కాని నేడు అదే కిలో 300. కాని మక్కలకు పెరిగింది ఎంత? పండించిన రైతుకు వచ్చిందెంత?

## మరి మన నేలల్లో ఏ పంటలు పండుతాయి?

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఒంద్రు మట్టి నేతలు ఎర్రమట్టి నేలలు, రేగడి నేలలు ఎక్కువ. ఇసుక నేలలు తక్కువ. రాయలసీమలోని అనంతపురం లాంటి ప్రాంతాలలో వున్నాయి. అవి కూడా రానురాను ఎడారి నేలలుగా మారుతున్నాయని, మరో వందేళ్లలో పూర్తిగా రాజస్థాన్ ఎడారిలాంటి నేలగా మారే ప్రమాదం వుందిన భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు ఎప్పుడో తేల్చేశారు. అందువల్ల అనంతపురం, దాని పరిసర జిల్లాల్లో కొద్దిగా వేరుశనగ పంట పండు తుంది. ఇక మిగతా పంటలు ఏమీ పండే అవకాశం లేదు. వరికి అనువైన భూములే తక్కువ. అన్నీ ఆరుతడి పంటలే ఆధారం. ఇక ఒంద్రు మట్టి నేలలు ఎక్కువగా వున్న కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలో వరి పంటకాకుండా మరే పంట వేయలేరు. వేసినా ఏ పంట అక్కడ పండదు. అది తరతరాల రైతు అనుభవం. అసలైన రైతుకు ఏ భూమిలో ఏ పంట వేయాలో ఎవరూ చెప్పలేరు. అదీ రైతుఘనత. ఇక తెలంగాణతో పాటు, తెలంగాణ సరిహద్దుల్లో వున్న ఆంధ్ర ప్రదేశ్ జిల్లాల్లో వున్నవి ఎక్కువగా ఎర్రనేలలు, నల్లరేగడి నేలలు. ఇక్కడ ఇవి వరికి ఎంతో మేలైనవి. ఇతర పంటలకు కూడా అనువైనవి. కాని ప్రకృతి విపత్తులను తట్టుకొని సాగు చేయడం అన్ని సగటు రైతుకు ఎదురయ్యే ప్రధాన ఇబ్బంది. వరంగల్ నుంచి గోదావరి తీరం వైపు సాగుతుంటే ఆయా ప్రాంతాలలో వరితోపాటు, మర్చి కూడా పండుతుంది. అది ఇప్పుడు కొత్తగా ఎవరూ చెప్పాల్సిన పనిలేదు. అలాంటి సంప్రదాయ పంటలు వదిలేసి, రైతులు ఆ మధ్య పెద్దఎత్తున పత్తి పండించారు. ఏమైంది. మార్కెట్‌లోకి వచ్చిన బీటి పత్తి కొని, వేసిన కొన్ని వేల మంది తెలంగాణ రైతులు ప్రాణాలు కోల్పోయారు. కారణం నీటి సౌలభ్యం ఆనాడు తెలంగాణలోఎక్కువ లేక. ఒకనాడు తెలంగాణలో ఒక్క పంటే పండేది. రెండో పంట ఎంతో కష్టంగా సాగేంది. అలాంటి తెలంగాణలో వర్షాకాలం మొదలై, తొలకరితోనే భూములు సాగు చేసి, పత్తి వేసిన రోజులున్నాయి. తర్వాత పత్తి అంటే భయపడే పరిస్థితి వచ్చింది. ప్రాణాలకు మీదకు తెచ్చిన పత్తిని పండంచాలంటే ప్రాణాలతో పేకాట ఆడుకోవడమే అన్నట్లుగా మారింది. తెలంగాణకే తలమానికమైన అంజంజాహీ మిల్స్ పోయింది. డిబిఆర్ మిల్లు పోయింది. ఇంకేం మిగిలింది. అసలు బిటీ రాకముందు ఎంతో కొంత రైతుపత్తి చేతికొచ్చింది. కాని తర్వాత మొత్తమే రైతు జీవితం తలకిందులైంది. ఓ ముప్పై, నలభై ఎళ్ల క్రితం ఏ సినిమా చూసినా, పాటల సమయంలో చాటెడంత పెద్ద పొద్దు తిరుడుగు పువ్వులు కనిపించేవి. తెలంగాణలోనే విస్తృతంగా పొద్దు తిరుగుడు పంట పండేది. కాని ఎంత పండించినా రైతుకు గిట్టుబాటు ధర రాక, ఆఖరుకు తెలంగాణలో ఏ పల్లెలోనూ ఆ పంట లేదు. అందరూ వంట నూనే అదే వాడుతున్నారు. పొద్దు తిరుగుడు పవ్వు రైతులు పండించిన కాలంలో ఎవరూ కొనలేదు. ఇప్పుడు సాగు చేయడానికి రైతుకు ధైర్యం చాలడం లేదు. మన దేశ జిడిపిలో 21 శాతంనుంచి 35శాతం వరకు వుండేది మన వ్యవసాయమే. మనది వ్యవసాయ ఆధారిత దేశమే. సుమారు 60 నుంచి 70శాతం మంది ప్రజలు ఆధారపడి జీవించేది సాగు మీదనే... పాడి పంట లేని మన దేశాన్ని ఊహించలేము. తెలుగు రాష్ట్రాలను అంతకన్నా ఊహించలేము. నిజామాబాద్ చెరుకు,పసుపు పంటకు ప్రసిద్ధి. మరి చెరుకు పండకుండా చేసిందెవరు? ఆసియాలోనే అతి పెద్దదైనా నిజాం సుగర్స్ ఫ్యాక్టరీని పల్లీలు, పుట్నాలకు అమ్మిందెవరు? ఏది ఏమైనా నాటి పరిస్థితులు చెరిపేసి, అసలు సాగులు వదిలేసి, కొత్త సాగులంటే అది రైతుకు పరీక్షే. సాగుకు శిక్షే...

## పండగలొస్తే తప్ప అన్నం తినని బతుకులెన్నో?

ఓ నలభై ఏళ్ల క్రితం వరకు తెలంగాణలో ఏ పల్లెలోనైనా ఎంత పెద్ద కుటుంబమైనా, అన్నం అంటే పండగలకు పబ్బాలకు మాత్రమే. శుభకార్యాలలో భోజనం పెట్టడాన్ని ప్రవోజనం అనే వారు. అంటే అన్నానికి అంత ప్రాధాన్యత వుండేది. ఒక రకంగా ప్రసాదంగా భావించేవారు. నీటి వనరులు లేక, సాగు బతుకులు సాగలేక నాడు, బావులలో నీటి జాడల మీద నమ్మకం లేక, వరి పండించాలంటే భయపడేవారు. జొన్న, మక్కజొన్న, కంది, పెసలు, నవ్వులు పండించేవారు. ఒకప్పుడు తెలంగాణలోని అన్ని ఇళ్లలో నువ్వుల నూనెలతో వంట చేసుకునేవారు. ఎప్పుడైతే మన దేశంలో పామాయిల్ అమ్మకాలు ప్రవేశపెట్టారో...అప్పటినుంచి మన జీవన విధానమే మారిపోయింది. వాడుకునే నూనెలే మరిపోయాయి. కాని రైతు కూడా రూపాయి కోసమే కష్టం చేసేది. ఎంత కష్టపడినా, చేసిన అప్పులు తీరక, ఏటా కొత్త అప్పులు పుట్టక సాగు బడి సాగక ఏడ్చేవారు. కాని రైతు బంధు పేరుతో వున్న వారికి పెద్దమొత్తంలో, సగటు రైతుకు ఎంతో కొంత ఊరటగా కలిసి వస్తున్న సొమ్ముతోనైనా సాగు చేద్దామని ఆశపడుతుంటే, వరి వద్దని అంటే రైతులు ఒప్పుకుంటారా?

## తెలుగు నేలలపై కరువు పడగలు

నిజంగా అవి తెలుగు ప్రజలుకు పీడ దినాలే...1970 దశకంలో ఓ వైపు పాకిస్తాన్‌తో యుద్ధం, మరోవైపు శరణార్థులు, బంగ్లాదేశ్‌నుంచి వలసలు, కరువు కాటకాలు, తెలుగు నేలలే కాదు, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కొన్ని గ్రామాలు మృత్యులోయలుగా మారిన చరిత్ర చదివిన వారికే తెలుస్తుంది. అది అలా వుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పరిపాలనా సమయంలో ఏడేళ్లపాటు వచ్చిన వరస కరువులు ఎదురై, అన్న పూర్ణగా కీర్తికెక్కిన ఉభయగోదావరి జిల్లాల్లోనూ నాడు ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించిన రోజులు మన నాయకులకు గుర్తున్నాయా? గుర్తుంటే కేంద్రం వరి వద్దంటే, నాటి సంఘటనలు చెప్పలేరా? కేంద్రానికి వివరించలేరా? వరి వద్దంటే మేం ఒప్పుకోమని అనలేరా? ఇంగ్లాడుకు చెందిన రాజు తన పట్టాభిషేకంలో డొక్కా సీతమ్మ ఫోటో పెట్టుకొని ప్రమాణ స్వీకారం చేశారట. అంటే ఆకలిగొన్న వారు ఎవరు వచ్చినా...లేదనకుండా అన్నం పెట్టిన మహాసాధ్వీమణి ఆమె. ఒక వ్యక్తిగాకొన్నేళ్ల క్రితమే అన్నం పరబ్రహ్మస్వరూపంగా అందించి, ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మలాగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాలు, రైతు దొడ్డు రకం వరిని పండిస్తే, ఒప్పుకోం. కొనలేం. సన్నాలు పండిస్తే పండించండి. లేకుంటే వదిలేయండి. ప్రత్నామ్నాయాలు చూసుకోండి. అంటే సరిపోతుందా? గత ఏడాది ఇదే సన్నాలు పండించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారు. అలాగైతేనే రైతు బంధు వేస్తామని కూడా చెప్పడం జరిగింది. కాని సన్నాలు పండించిన రైతుల అవస్థలు అప్పుడుగాని ప్రభుత్వానికి తెలియరాలేదు. ఓ వైపు చీడ పీడలు, మరో వైపు అనుకున్నంత మేర రాని దిగుబడులు, అయినా పండించినా ఆశించిన గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు నిండా మునిగిన మాట ప్రభుత్వానికి తెలుసు. తెలంగాణలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశంలో ఏ రైతుకైనా, తన భూమిలో ఏ పంట పండుతుందో..ఆనవాయితీగా ఏది పండిస్తున్నారో ఒకరు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కరువు పరిస్థితులు వచ్చిన సమయంలో వున్న భూ వనరులలో అధిక దిగుబడులు ఎలా వస్తాయన్నదానిని ఇజ్రాయిల్, క్యూబా లాంటి దేశాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారులు కొన్ని నెలల పాటు ఆయా దేశాల్లో పర్యటించి, అధ్యయనం చేసివచ్చారు. రిపోర్టులిచ్చారు. అయినా వాటిని అమలు చేసిన సందర్భంలేదు. ఆయా దేశాల వాతావరణ పరిస్థితులను బట్టి, ఆయా పంటలు పండించాలేగాని, పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే ఎలా వుంటుందో గతంలోనే చరిత్ర సత్యాలు తెలుసుకున్నాం. అయినా మళ్లీ, మళ్లీ ప్రయోగాలు చేయడం అన్నది వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయడమే...రైతును మరింత బికారిని చేయడమే!

# బండికి కేటీఆర్ సవాల్

మొదటిపేజి తరువాయి

రాష్ట్రంలో అమలవుతున్న పథకాలకు మొత్తం నిధులు కేంద్రమే ఇస్తే కర్ణాటకలో ఎందుకు లేవని ప్రశ్నించారు. తెలంగాణ పన్నులను ఇతర రాష్ట్రాల్లో ఖర్చు చేస్తున్నారని. రాష్ట్రాన్ని ప్రధాని మోదీ దగా చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. దొడ్డు ధాన్యం కొనేది లేదని కేంద్రం చెప్తోందన్నారు. కేంద్రంపై పోరాటం చేస్తూనే ప్రత్యామ్నాయ పంటల దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. గద్వాల పర్యటనలో ఉన్న కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చిన్నపాడు స్టేజీ వద్ద విత్తన పత్తి రైతులతో మాట్లాడారు. రేవులపల్లి వద్ద జూరాల పార్కుకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.15 కోట్ల వ్యయంతో జూరాల ప్రాజెక్టుకు ఇరువైపులా పార్కు నిర్మాణం చేపట్టనున్నారు. గద్వాలలో చెన్నకేశవ సంగాల పార్కును కేటీర్ ప్రారంభించారు. అనంతరం గద్వాలలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడారు. వాల్మీకి సోదరుల సమస్యను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోలేదు. 2007లోనే దీనిపై అందరికంటే ముందు స్పందించిది కేసీఆర్. తెరాస అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేశారు. ఇది న్యాయమైన డిమాండ్ అని.. వాల్మీకి సోదరులను ఎస్టీల్లో కలపాలని చెల్లప్ప కమిషన్ కూడా సిఫారసు చేసింది. దీనిపై శాసనసభలో చట్టం చేసి కేంద్రానికి పంపించాం. వాల్మీకి, బోయ సోదరులపై ప్రేమ ఉంటే..ఈ ప్రాంతం నుంచి భాజపాలో ఉన్న జాతీయ నాయకురాలు డీకే అరుణ మోడీగారిని ఒప్పించి రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలి. అసెంబ్లీలో చట్టం చేసి అక్కడే వదిలేయం.. పోరాడుతాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పార్లమెంట్‌లో ఎంపీ రాములు గళమెత్తుతారు. 70 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఏడేళ్లలో చేసి చూపించాం. ఇళ్ల పంపిణీలో వేగం పెంచాలని ప్రజలు కోరుతున్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తాం. తండాలు గ్రామపంచాయతీలు కావాలని గిరిజనులు దశాబ్దాల పాటు ఎదురు చూశారు. వారి కలను కేసీఆర్ నెరవేర్చారు. పొరుగు రాష్ట్రాల్లో పాలన ఎలా ఉందో భాజపా కార్యకర్తలు పరిశీలించాలని మంత్రి కేటీఆర్ అన్నారు.

# జీఎస్టీలోకి డీజిల్ , పెట్రోల్...?

మొదటిపేజి తరువాయి

తగ్గించే అంశంపైనా చర్చించనున్నారని తెలుస్తోంది. అలాగే, కొవిడ్ చికిత్సకు అవసరమయ్యే ఔషధాలకు ఇచ్చిన పన్ను రాయితీలను పొడిగించే అంశం పైనా చర్చించనున్నట్టు తెలుస్తోం ది. మరోవైపు, జీఎస్‌టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌ను తీసుకురావాలంటూ జూన్ నెలలో కేరళ హై కోర్టు సూచనల నేపథ్యంలో శుక్రవారం జరగనున్న జీఎస్టీ సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్‌ని జీఎస్టీలోకి తీసుకొస్తే పన్ను భారం తగ్గి ధరల సమస్య పరిష్కారమవుతుందని ఆశా భావం వ్యక్తమవుతోంది. జీఎస్టీ పరిధిలోకి తెస్తే పెట్రో ఉత్పత్తుల ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కరోనా కారణంగా దాదాపు రెండేళ్లుగా జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు వర్చువల్‌గానే కొనసా గుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొవిడ్ ఉధృతి తగ్గడంతో దాదాపు 20 నెలల తర్వాత తొలిసారి యూపీలోని లఖ్‌నవూలో ప్రత్యక్షంగా జీఎస్టీ సమావేశం జరగనుండటం విశేషం. గతంలో కరోనా వైరస్ ప్రవేశం చకముందు 2019 డిసెంబర్ 18న ప్రత్యక్ష పద్ధతిలో జీఎస్టీ సమావేశం జరిగింది.

# ‘వరి వేస్తే ఉరే’ అని సీఎం అంటే ఎలా...?

మొదటిపేజి తరువాయి

మాట్లాడారు. సీఎంవో ప్రకటనలతో ప్రజలను భయాం దోళనకు గురిచేస్తున్నారు. దిల్లీలో ఉన్న ఓ పెద్దాయన అన్నారని చెప్పడం కాకుండా ధాన్యం కొనుగోళ్లపై క్లారిటీ ఇవ్వాల న్నారు. దళిత బంధు పైలట్ ప్రాజెక్టు అమలుపై నిన్న జరిగిన సన్నహక సమావేశంలో చాలా అంశాలను ప్రస్తావించాను. ఆ విషయాలను వారికి కావాల్సిన రీతిలో మలుచుకున్నారు. కొత్త పథకం.. దానిపై సందేశాలు, అపోహలు ఉన్నాయని.. దానిపై స్పష్టత ఇవ్వాలని కోరాం. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు ఇవ్వాలని సూచించాం. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న దంపతులు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే వారిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పాం. కేవలం నాలుగు మండలాలకు పరిమితం కాకుండా.. ఏఏ సంవత్సరం ఎన్ని వేల కోట్లు కేటాయిం చనున్నా రో చెప్పాలని కోరాం. దళిత బంధు నామమాత్రపు పథకంగా మిగిగి పోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాం. దళిత బంధు పూర్తిగా అమలు చేయాలంటే రూ. 1.70 లక్షల కోట్లు కావాలి. ఇది ఎలా భర్తీ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి” అని భట్టి అన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి

డ్రింక్స్ మాదిరిగానే నీరాను ప్యాకెట్లలో అమ్ముతాం. హైదరాబాద్ లో అది సక్సెస్ కాగానే.. రాష్ట్రంలోని అన్ని చోట్ల నీరా పాలసీ తీసుకొస్తామ్ అన్నారు. ముదిరాజులకు ఏ విధంగా వాహనాలు ఇచ్చామో.. గౌడ కులస్తులకు కూడా అదే విధంగా వాహనాలు ఇస్తాం అన్నారు. రైతు బీమా తరహాలో గీత కార్మికులకు కూడా రూపాయలు 5 లక్షల బీమా తీసుకురానున్నామ్ అని తెలిపారు. గీత కార్మికులంతా టిఆర్ఎస్ వైపు నిలబడాలి పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. గడియారాలు, బొట్టు బిల్లలకు మన కడుపు నిండదు పేద ప్రజల కష్ట సుఖాలను పట్టిం చుకునే టిఆర్ఎస్ ను గెలిపించాలన్నారు. బిజెపి ఆస్తులు అమ్మడం, ఉద్యోగాలను ఊడగట్టడం పనిగా పెట్టుకుందన్నారు. మాయమాటలు, మొసలి కన్నీళ్ళకు మనం బతికే పరిస్థితి ఉండదు. బిజెపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలి..ఏం చేస్తారో చెప్పాలి కానీ... బెదిరింపులకు దిగుతున్నారు. బెదిరింపులకు ఓట్లు పడవు. ప్రేమతో ఓట్లు పడతాయన్నారు. ఈటల రాజేందర్‌కు 4 వేలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తే ఒక్కటి కూడా పూర్తి చేయలేదన్నారు. అసం పూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేసి నిరుపేదలకు ఆ ఇండ్లు ఇస్తాం అన్నారు. మహిళా సంఘాలకు సంబంధించి వడ్డీలేని రుణాలు మీ ఖాతాల్లో రేపటి నుంచి జమ చేస్తున్నాం అన్నారు. రూపాయలు 2 కోట్ల 34 లక్షల వడ్డీలేని బ్యాంక్‌లింకేజీ రుణాలు జమ్మికుంట మహిళ సంఘాలకు అందిస్తున్నాం అన్నారు. స్త్రీ నిధి పథకంలో వడ్డీలేని రుణం కింద కోటి 84 లక్షలు మీ ఖాతాల్లో జమచేస్తున్నాం అని చెప్పారు. ఇవి కాకుండా కొత్తగా 10 కోట్ల బ్యాంకు లింకేజీ, మరో కోటి రూపాయలు స్త్రీనిధి కింద లోన్లు మంజూరు చేస్తున్నాం అన్నారు. తెలంగాణ వచ్చాక.. మహిళలకు 5 లక్షల పైన రుణాలు సకాలంలో అందిస్తున్నాం అని తెలిపారు. మైక్రోఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల బెడద లేకుండా మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తోంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. వడ్డీలేని రుణం కింద రాష్ట్ర వ్యాప్తంగా మంజూరు చేసేందుకు బడ్జెట్లో 3 వేల కోట్లు పెట్టాం అన్నారు. వారం, పది రోజుల్లాగా.. 50 వేల వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేస్తున్నాం అన్నారు. మార్చి తర్వాత లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ వడ్డీతో సహా మాఫీ చేస్తాం అని తెలిపారు. ఈటల నిర్లక్ష్యం వల్ల గతంలో ఇక్కడ ఒక్క మహిళ భవనం లేదు. రూ.3 కోట్లతో 20 గ్రామాల్లో 20 మహిళ సంఘం భవనాలు మంజూరు చేశాం అన్నారు. త్వరలో మరో 50 వేల ఉద్యోగాలు ప్రకటించ బోతున్నాం అన్నారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్‌లో చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంకు హాజరైన మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, నన్నపునేని నరేందర్, నాయకులు ఎల్. రమణ, పెద్దిరెడ్డి, కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది లబ్ధిదారులకు రూపాయలు కోటి 69 లక్షల విలువ చేసే 1,803 చెక్కులు పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాక ముందు రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఉండేవన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత కార్మికులకు భరోసా దొరికిందన్నారు. చేనేత కార్మికులకు 100 కోట్లతో రుణ విముక్తులను చేశాం అని చెప్పారు. చేనేత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నాం అన్నారు. ముడి సరుకుకు సబ్సిడీ అందజెస్తున్నాం అన్నారు. త్రిఫ్ట్ ఫండ్ కూడా ఇస్తున్నాం. త్రిఫ్ట్ పథకానికి మంత్రి కేటీఆర్ రూ. 30 కోట్లు ఇచ్చారన్నారు. చేనేత కార్మికులు రూ. 800, రూ. 1200 కట్టినా రెండింతలు ప్రభుత్వం జమ చేస్తదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 8 పథకాలు వచ్చాయన్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఏం ఇచ్చిందని వ్యంగ్యంగా మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం చేనేత కార్మికుల పథకాలు ఊడగొట్టి.. నోటి కాడి బుక్క ఎత్తగొట్టారన్నారు. ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డును కేంద్రం రద్దు చేసిందన్నారు. బోర్డును బలోపేతం చేయాల్సిన బీజేపీ చేనేత కార్మికుల ఉసురు పోసుకుందన్నారు. బీజేపీ 4 శాతం త్రిఫ్ట్‌ను రద్దు చేస్తే.. టీఆర్ఎస్ ప్రభుత్వం 16 శాతం త్రిఫ్ట్ ఫండ్ ఇస్తోందన్నారు. చేనేత కార్మికుల్లో ఆధరణ పొందిన ఆరోగ్య భీమా పథకాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. మిమ్మల్ని కాపాడుకున్నోళ్లు ఎవరు.. ముంచింది ఎవరు గుర్తు పెట్టుకోవాలన్నారు. న్యాయం వైపు, ధర్మం వైపు నిలబడాలన్నారు. వ్యక్తి ప్రయోజనం ముఖ్యమా.. నేతన్నల ప్రయోజనం ముఖ్యమా ఆలోచించండన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నేతన్నలకు అన్యాయం చేసిందన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. హుజురాబాద్‌లో పద్మశాలి భవన్ కోసం ఎకరా స్థలం, రూ. కోటి ఇచ్చామన్నారు. రాబోయే కొద్దీ రోజుల్లో జమ్మికుంటలో కూడా ఎకరా స్థలం కేటాయిస్తాం అని చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అన్నారు. సీఎం కేసీఆర్ హైదరాబాద్ కోకాపేటలో పద్మశాలీ భవన్ కోసం రూ. వంద కోట్ల విలువైన భూమిని, రూ. 5 కోట్ల నిధులు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమల్ల విజయ,జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ దొడ్డే మమత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ఆత్మహత్యలైతే స్పందిస్తారు

మొదటిపేజి తరువాయి

ముందు కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం వద్ద ఉన్నఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరి దీక్షా స్థలికి చేరుకున్నారు.

# బృణహత్యలతో కోట్ల సంపాదన..?

మొదటిపేజి తరువాయి

నిర్వహించడం వారి దగ్గరకు వస్తున్న మహిళల అమాయకత్వమో లేక మూర్ఖత్వమో అర్థం కాని పరిస్థితి ఉంది.

## నకిలీ డాక్టర్ సహకారంతో ఓ ముఠా ఘనకార్యం

అమెకు వైద్యమే రాదు. అక్రమార్జనకు వైద్యురాలిననే ముద్ర వేసుకుని ఓ డబ్బు పిచ్చి పట్టిన కిరాతకుడితో కలిసి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు ఓ మహిళ అయి ఉండి సాటి మహిళలు ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడుతుంటే సర్దిచెప్పిసాగనంపాల్సిందిపోయి కాసులకు కక్కుర్తి పడి మహిళల ప్రాణాలతో చెలగాటమాటాడుతూ కోట్ల రూపాయలు ఆర్జించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈమె గతంలోనే ఇలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతూ దొరికిపోయినప్పటికి జరగాల్సిన శాస్తి జరగలేదో ఏమో మరి ఏ మాత్రం బెరుకు లేకుండా కాకులకే మొగ్గు చూపి మహిళ అనే భావనను పక్కనబెట్టి ఈ పాపపు కార్యక్రమ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తూ చీకటి వ్యాపారాన్ని చింత లేకుండా నిర్వహించి అక్రమ ఆస్తులను బాగానే పోగేసిందట ఈ నకిలీ డాక్టర్ అంటూ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పోలీసుల చేతిలో కీలక ఆధారాలు...లావాదేవిల వివరాలు

అబార్షన్‌ల కేంద్రం గుర్తించి అధికారులు సీజ్ చేసిన క్రమంలో కేంద్రం నిర్వహిస్తున్న వ్యక్తికి సంబంధించిన మొబైల్‌ను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మొబైల్‌లో ఈ కేంద్రం నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలు అందులో గుర్తించినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. దాంతో పాటు కేంద్రం నిర్వహణకు సంబంధించిన భాగస్వామ్యులైన వ్యక్తుల వివరాలు , రోజు వారి లావాదేవిల వివరాలన్ని అందులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కేవలం ఒక కేంద్రం నిర్వహిస్తున్న ఈ ముఠా పరిధిలో జరిగిన లావాదేవీల వివరాలు పరిశీలిస్తే అధికారులకే దిమ్మ తిరిగినంతపనైందట.

# కేటిఆర్ తుపాకి రాముడు

మొదటిపేజి తరువాయి

పట్టించుకుం టారు” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. యూపీఏ హయాంలో రాష్ట్రానికి 32 శాతం నిధులిస్తే, ఎన్డీయే వచ్చాక 9 శాతం పెంచి 42 శాతం ఇస్తున్నామని సంజయ్ తెలిపారు. కేటీఆర్ ఒక అజ్ఞాని, తుపాకీ రాముడు అని అన్నారు. కేటీఆర్‌ను ఎవరు పట్టించుకుంటారని, కేసీఆర్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేసారు. పన్నుల విషయంలో రాష్ట్రానికి, కేంద్రానికి చట్టం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రులు పొగిడినట్లు లీకులు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. కొత్త సెక్రటేరియట్ పూర్తయ్యే సరికి ఈ ప్రభుత్వం ఉండదని ఆయన జోస్యం చెప్పారు. సచివాలయానికి వెళ్లని వాడికి కొత్తది ఎందుకని ప్రశ్నించారు. ఉద్యోగి చనిపోయిన తర్వాత, పదవీ విరమణ తర్వాత పీఆర్‌సీ ఇస్తారా, దేశంలో ఎక్కడైనా ఉందా అని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడుతున్నాడన్నారు. ఆర్టీసీ విషయంలో ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఆలోచించాలన్నారు. ఎపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కి వెళ్లకుండా ముఖ్యమంత్రి ఎందుకు వాయిదా వేయించాడన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ ప్రణాళిక ఏమిటి, కేంద్ర వ్యవసాయ మంత్రికి ముఖ్యమంత్రి ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని సంజయ్ ప్రశ్నించారు.

# ఘనంగా గణపతి హోమం

**సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** హనుమకొండ ఎన్ జి ఓ ఎస్ కాలనీ రోడ్, వికాస్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మంగళవారం వేద పండితులు లక్ష్మీగణపతి పంచ సూత్రాలు హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ చైర్మన్ పులి వీరారెడ్డి ,ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి జనార్దన్ రెడ్డి, ముస్కు మల్లారెడ్డి ,వంగాల విజయ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేశారు ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు పల్లె రవీందర్ రెడ్డి ,బొమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు. భక్తుల భజన కీర్తనలతో వినాయకుడి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.



# పట్టుకుంటే 10లక్షలు

మొదటిపేజి తరువాయి

గాలిస్తున్నాయి. అయినా, నిందితుడు రాజు ఆచూకీ తెలియలేదు. ఈ నేపథ్యంలో నిందితుడికి సంబంధించిన కొన్ని ఆనవాళ్లు చూపుతూ పోలీసులు రివార్డు ప్రకటించారు. నిందితుడి రెండు చేతులపై మౌనిక అని టాటూ ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

# 56వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడిగా రాజేందర్ గౌడ్



**సుబేదారి( హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** గ్రేటర్ 56వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలు స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి. డివిజన్ అధ్యక్షుడిగా దూలం రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి రాజేంద్రప్రసాద్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా దూలం గణేష్, గౌరవ అధ్యక్షుడిగా దూలం చిన్న రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా దూలం చిన్న వెంకటేష్, ఇమ్మడి సురేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా గొర్రె సతీష్ , పబ్లిసిటీ ప్రతినిధిగా వీరెడ్డి కృష్ణ, జాయింట్ సెక్రటరీగా భూక్య రవి ,కమిటీ సభ్యులుగా ఇమ్మడి రాధా, కందుకూరి కుమార స్వామి,చింత కిరణ్, చుంచు సందీప్ లను ఎన్నుకున్నారు.

# రైతుల భూ సమస్య పరిష్కరించాలి

**ఘనపూర్ స్టేషన్ (జనగాం)నేటిధాత్రి:** ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలో ని జఫర్గడ్ మండల పరిధిలోని రైతుల సొంత పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యము వల్ల రికార్డు ల్లో తప్పుగా చూపించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను తన కార్యాలయంలో మంగళవారం జాఫర్ గడ్ రైతులు ప్రజాప్రతినిధులతో మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కలిశారు ఈ సందర్భంగా శ్రీహరి విలేకరులతో మాట్లాడుతూ రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల జఫర్గడ్ మండలంలోని తొమ్మిది గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. 2007 లో తాసిల్దార్ జఫర్గడ్ మండలంలోని 900 సర్వే నంబర్లను 2525 మంది రైతులు కు చెందిన 5106 ఎకరాల రైతుల పట్టా భూమి ని ప్రభుత్వ భూమిగా చూపించారని ఆయన తెలిపారు. ఈ భూములను ప్రభుత్వ భూమిగా గుర్తించామని సబ్ రిజిస్ట్రార్ కు అందజేసి ఈ నెంబర్లు కలిగిన భూములకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని తెలిపారన్నారు. దానితో భూములను రైతులు కొనుగోలు చేయాలన్నా విక్రయించాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు శ్రీహరి తెలిపారు. ధరణి పోర్టల్ రాకముందు కౌన్సిల్ అధికారులు ఎన్ ఓ సి అందిస్తే క్రయ, విక్రయాలు జరిగేవని 2018 లో ధరణి రావడం వల్ల ఆ భూములు రిజిస్ట్రేషన్ కావడం లేదని ఆయన తెలిపారు. రెవెన్యూ పరంగా ఇలాంటి ఇబ్బందులు కలగకూడదని సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ ను ఏర్పాటు చేయగా అధికారుల నిర్లక్ష్యం వల్ల జఫర్గడ్ మండలానికి చెందిన తొమ్మిది గ్రామాల రైతులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తున్నట్లు తెలిపారు. గత కలెక్టర్ కు సమస్యను వివరించి నప్పటికీ మూడేళ్లుగా పరిష్కరించ లేకపోయారు అది రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా భావిస్తున్నట్లు తెలిపారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ శివలింగయ్య వివరించినట్లు తెలిపారు. అందుకు కలెక్టర్ సాను కూలంగా స్పందించారని వారం లోపు అధికార బృందాన్ని పంపించి పూర్తిస్థాయి సర్వే చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారని శ్రీహరి తెలిపారు. సకాలంలో సరైన స్పందన అధికారుల నుండి కనిపించనట్లయితే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు శ్రీ హరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల పరిధిలోని పిఏసిఎస్ చైర్మన్ వివిధ గ్రామాల గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.



- అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్ట భూములు అసైన్డ్ భూములుగా మారిన వైనం
- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించిన కడియం శ్రీహరి
- 2525 మంది రైతుల కు చెందిన భూమి
- మొత్తం 900 సర్వే నంబర్లలోని 5106 ఎకరాల విస్తీర్ణం గల భూమి
- తొమ్మిది గ్రామాల రైతుల ఇబ్బందులు

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
బుధవారం 15-09-2021

## అన్ని రాష్ట్రాలలో చైల్డ్ హెల్ప్ లైన్ -1098 బాలబాలికలకు సేవలు అందజేస్తుంది

**హన్మకొండ,నేటిధాత్రి:** జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే అథ్లెటిక్స్ (స్పోర్ట్స్ )లో పాల్గొనడానికి వచ్చిన కేరళ రాష్ట్రానికి చెందిన స్టూడెంట్స్‌కి చైల్డ్ లైన్ -1098 ఆధ్వర్యంలో 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు అందించే సేవల గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైల్డ్ లైన్ జిల్లా టీమ్ మెంబెర్ "బెజ్జంకి ప్రభాకర్ " మాట్లాడుచు భారత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో చైల్డ్ హెల్ప్ లైన్ -1098 బాలబాలికలకు సేవలను అందజేస్తున్నదని తెలియజేశారు. ఎక్కడ ఏ ప్రాంతంలో నైనా 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు ఆపదలు, సమస్యలు ఎదురైతే మీరు చేయాల్సిన సులభమైన సహాయం 1098 (పది, తొమ్మిది, ఎనిమిది) హెల్ప్ లైన్ నెంబర్‌కి ఉచిత కాల్ చేసి సమాచారం అందించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన దాదాపు యాబయ్ మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## స్త్రీ జాతిని పూజించే దేశంలో అఘాయిత్యాలు చేస్తే ఎలా

### చైత్ర రబియా అత్యాచారం హత్యపై భగ్గుమన్న రాష్ట్రం

**మహాదేవపూర్,నేటిధాత్రి:** భారతమాతను పూజిస్తూ స్త్రీ లను దేవతలుగా భావించి భారతదేశంలో స్త్రీలపై అత్యాచారాలు హత్యల పరంపర కొనసాగడంపై దేశంతో పాటు రాష్ట్రంలో చైత్ర రాబియా లా పై ఘోరాతి ఘోరంగా అత్యాచారానికి పాల్పడి వారిని హత్య చేయడం తో భగ్గుమన్న సమ సమాజం దోషులను వెంటనే ఉరి శిక్ష విధించేలా చర్యలు చేపట్టేందుకు మృతుల ఆత్మ శాంతి కొరకు శాంతి ర్యాలీ లతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులను ఉరి శిక్ష విధించేలా చర్యలు తీసుకోవడం కొరకు పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కుల సంఘాలు రాజకీయ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున చైత్ర రాబియా అత్యాచారం హత్యకు నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.కాళేశ్వరం తో పాటు సండ్రు పల్లి గ్రామాల్లో ర్యాలీలు కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టడం లాంటి కార్యక్రమాలను ను చేపట్టడం జరుగుతుంది . తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీల తో కలిసి ప్రధాన కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు చైత్ర రాబియా లపై జరిగిన అత్యాచారం హత్య కు పాల్పడిన నిందితులకు వెంటనే ఉరి శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు గుర్రాల అరుణ మాట్లాడుతూ తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంటగట్టి దోషులను శిక్షించాలని చేపట్టిన అటువంటి ఈ కార్యక్రమం చాలా హర్షనీయమని అన్నారు నేటి సమాజంలో మహిళలు అంతర్జాతీయంగా ఎదిగి దేశ ప్రతిష్టను నిలబెడుతున్న తరుణంలో మహిళలపై అఘాయిత్యాలు చేసి మహిళలను ఎదురుకుండా భయభ్రాంతులకు గురి చేయడం ఈరోజు మహిళలపై జరిగిన అఘాయిత్యాలు సాక్ష్యంగా మన ముందు ఉన్నాయని వారం పదిహేను రోజులకు ఒకసారి ఢిల్లీలోని సివిల్ డిఫెన్స్ అకాడమీ లో పనిచేస్తున్నహో రాబియా అదేవిధంగా 4 రోజుల క్రితం హైదరాబాద్ కు చెందిన చైత్ర ఇలా దేశంలో మహిళలపై అఘాయిత్యాలు చేసి యావత్ మానవజాతికి తలదించుకునేలా చేయడం జరుగుతుందని భారత దేశంలోని మహిళలకు ప్రతి ఒక్కరు తమ సోదరి తల్లి చెల్లిలా భావించినప్పుడు సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉంటాయని అమాయకమైన ఇద్దరి ప్రాణాలను బలిగొన్న నిందితులను శిక్ష కొరకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వారికి ఉరి ఇయ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ల అరుణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శ్రీపతి బాబు మాట్లాడుతూ ముస్లిం హక్కుల సంఘం తరఫున నిందితులకు శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ర్యాలీ నిర్వహించడం ఎంతో గౌరవం గర్వకారణమని సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలకు ముందుగానే దేశ పౌరులుగా తమ బాధ్యతగా గుర్తించి సమాజంలో అగ్ని త్యాలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సామాజిక మాధ్యమం తో పలు సంఘటనలు చోటు చేసుకోవడం కూడా జరుగుతుందని సమాజంలోని యువకులకు మరియు ఇతర ప్రజలకు తప్పు పట్టాల్సిన అవసరం లేదని వారికి ఇలాంటి ఆలోచన ఉండదని కేవలం కొందరు మానసిక స్థితి కోల్పోయి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే వారని గుర్తించి ముందస్తుగా అఘాయిత్యాలు జరగకుండా వారిపై చర్య తీసుకోవాలని అలాగే రాబియా మరియు




చైత్ర పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీపతి బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు పురుష ధర్మం మాట్లాడుతూ దేశంలో ఇస్లాం మరియు సనాతన ధర్మంలో స్త్రీల పాత్రను ఉన్నత స్థాయికి చూపించి వారి పట్ల ప్రేమ ఆప్యాయతను చూపడమే భారతదేశ సంస్కృతి అని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ తన బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో అమాయక దళితులు ముస్లింలు అనే తేడా లేకుండా ఒక బీజేపీ నాయకుని ముందు ఒక దళితులు రావడం జీవించు కోని ఆ నాయకుడు తాళ్లతో బంధించి చిత్రహింసలకు గురిచేసి మృత్యువాత చేయడం జరిగిందని నరేంద్ర మోడీ పాలన తాలిబన్ల పాలనలో కనిపిస్తుందని అమాయక ప్రజలను ఆహార అలవాట్లతో సైతం కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ప్రస్తుత భారత దేశ పరిస్థితిని చూస్తే రాబోయే తరాలకు ఎలాంటి సందేహం పోతుందో తెలియడం లేదని ఇర్షాద్ ధర్మం ఆవేదనచెందారు. ఆరు సంవత్సరాల అమ్మాయి ఒక డిఫెన్స్ లో పనిచేసే అమ్మాయి అగస్త్యునికి బడి అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండడం సిగ్గుచేటని స్వతంత్రం వచ్చిన 70 ఏళ్లలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ఈ సంఘటనపై చెప్పేటందుకే మనసు రావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హంతకులను వెంటనే ఉరి శిక్ష విధించాలని వృషాద్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు తెలంగాణ ముస్లిం హక్కుల సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవించడం వారిపట్ల ప్రేమ ఆప్యాయతను చూపెడుతూ ప్రతి మహిళ తమ చెల్లి తల్లి నా భావించి వారికి గౌరవాన్ని ఇచ్చినప్పుడే సమాజంలో మరోసారి రాబియా చైత్ర ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని సంఘటనకు పాలు పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్. మహాదేవపూర్ గ్రామసర్పంచ్ శ్రీపతి బాపు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. ఉప్పసర్పంచ్ సల్మాన్ ఖాన్. మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ఈర్షద్ ఖాన్,పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఇబ్రహీము ఖాన్. మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్, సయ్యాద్ సాజిద్ గ్రంధాలయ డైరెక్టర్ మహేష్. మాజీ కో అప్షన్ నంబర్ ఆయుబ్. యూత్ కాంగ్రెస్ నాయుమ్. అక్బర్ వర్డ్ నంబర్ రవిచందర్ ఎస్ సి సెల్ టౌన్ అధ్యక్షులు మనోజ్. యువజన నాయకులు రవిచందర్.
మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండీ అక్బర్ ఖాన్,యండీ రఫీ, అజ్మత్,హో సయ్యాద్ అన్వర్ , కాళేశ్వరం మాజిద్ కమిటీహో అధ్యక్షుడు, సభ్యులు, గోదారి ముస్లిం యువకుల తో పాటు పలు కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**ఖానాపురం నేటిధాత్రి :** మండల పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దారు కి మెమొరాండం సమర్పణ. అనంతరం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల తాహసిల్దార్ ద్వారా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా,రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలియజేస్తు,సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్స వం అధికారికంగా నిర్వహించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలియ జేశారు. భారతదేశానికి 15 ఆగస్టు 1947 రోజున స్వాతంత్రం వస్తే మన తెలంగాణకు 17 సెప్టెంబర్ 1948 రోజున విమోచన కలిగినది. నిజాం సర్కార్ పరిపాలిస్తున్న హైదరాబాద్ సంస్థానం లో కొన్ని జిల్లాలు కర్ణాటకలో మరికొన్ని మహారాష్ట్రలో ఉంటే అక్కడ ఈ రోజు ను విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుచున్నవి. కానీ తెలంగాణ లో సెప్టెంబర్ 17 ను విమోచన దినోత్సవంగా నిర్వహించడం లేదు. రాష్ట్రం ఏర్పడక ముందు అధికారికంగా జరుపుతామని ముఖ్యమంత్రి కేసిఆర్ హామీ ఇచ్చి మాట మార్చారని, నిజాం పాలన అంతం చేసి అప్పటి కేంద్ర హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ ను రాక్షస పాలన నుండి విమోచన కలిగించారని కావున సెప్టెంబర్ 17 ను వెంటనే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు,సీనియర్ నాయకులు లింగబత్తుల యక సాయన్న,లక్ పతి,అనబతూల రాజ్ కుమార్,కొరటాల శ్రీను,సామ మల్లారెడ్డి,వెంక్రమ్ నర్సయ్ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖాసీం,బీజెవైఎం మండల అధ్యక్షుడు బూడిద ముకేష్, ప్రధాన కార్యదర్శి ఎద్దు రాజు,గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్.సాదిక్‌కు ప్రమోషన్

**డెస్క్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా మహమ్మద్ సాదిక్ ను ప్రోమోషన్ గా నియామకం చేసినట్లు సాదిక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో మహమ్మద్ సాదిక్ ఇంతకు ముందు టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రోమోషగా గా సోమవారం నాడు హైద్రాబాద్ గాంధీ భవన్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్లా సోహైల్ చేతుల మీదుగా నియమకపత్రం అందుకున్నట్లు సాదిక్ పేర్కొన్నారు. దరిమిల పార్టీ రాష్ట్ర జిల్లా నియోజక వర్గ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేయడం పార్టీ కార్యక్రమాల ను తూచా తప్పకుండ నిర్వహించడం పాల్గొనడం తదితర పార్టీ కు చేస్తున్న సేవలను రాష్ట్ర పార్టీ నాయ కత్వం గుర్తించి తనను ప్రమోషన్‌గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిందని సాదిక్ ఈ సంధర్భంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకానికి కృషి చేసిన పీసీసీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి .మాజీ పార్లమెంటు సభ్యుడు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ .రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ షేఖ్ అబ్దుల్లా సోహైల్. మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి మాజీ హైద్రాబాద్ నగర యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాం శెట్టి నరేందర్‌ను తన నియమకానికి కృషి చేసిన సంధర్భంగా కృతజ్ఞతలు తెలుపినట్లు సాదిక్ పేర్కొన్నారు. దరిమిల తన పార్టీ పదవి ప్రమోషన్ నేపథ్యంలో తన భాధ్యత ఇంకా పెరిగిందని రెట్టింపు ఉత్సహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ అలాగే రాష్ట్రంలో అధికారంలో రావడానికి తన వంతు కృషి చేస్తానని సాదిక్ ఈ సంధర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే తన నియమనికి తోడ్పాటు అందించిన మహబూబ్ నగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్ నియోజకవర్గ నాయకులు టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ టీపీసీసీ కార్యనిర్వా హక కార్యదర్శి కొండ ప్రశాంత్ రెడ్డి టీపీసీ సీ ఓబీసీ కార్యదర్శి రాజమురి శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి లు రాఘవేందర్రెడ్డి అంజిల్ రెడ్డి తదితరులు సాదిక్ ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Minorities Department



## తెరాస పార్టీ ప్రజల గుండెల్లోనుండి వచ్చింది

- 59వ డివిజన్ తెరాస అధ్యక్షునిగా గందె మహేష్‌ను ఎంపిక చేసిన మంత్రి గంగుల
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచన
- మరో 20 సంవత్సరాలు తెరాసనే అదికారంలో ఉంటుంది.
- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగం,నేటిధాత్రి:** 59వ డివిజన్....డివిజన్ కమిటీ ఎన్నిక తెరాస మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని... తెరాస పార్టీ ప్రజల గుండెల నుండి వచ్చిన పార్టీ అని అన్నారు బిసి సంక్షేమం... పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. తెలంగాణ సాధన కోసం ఒక ఆయుధం కావాలని... తెలంగాణ ప్రజలు తయారు చేసుకున్న ఆయుధమే కెసిఆర్ అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం... తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో నంటూ... ప్రాణాలకు తెగించి పోరాడి... తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణలో 20 శాతం ప్రజలు వివిధ పార్టీల వైపు ఉంటే... 80 శాతం ప్రజలు తెరాస వైపు ఉండి... సిఎం కెసిఆర్ ను ఆశీర్వదిస్తున్నారన్నారు. తెలంగాణలో హక్కు దారులం మేమేనన్న మంత్రి... ఓట్లు హక్కు తమకే ఉందన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రామ... వార్డు... డివిజన్ కమిటీల ఎన్నికల జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా కమిటీల ఎంపిక పూర్తి కావచ్చింది. తాజాగా... కరీంనగర్ 59వ డివిజన్ కమిటీ ఎంపిక కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమాని మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై... కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా గందె మహేష్ తో పాటు... ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.. కెసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడోనంటూ... ప్రాణాలకు తెగించి... తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకరం చేసిన ఘనత సిఎం కెసిఆర్ కు దక్కుతుందన్నారు మంత్రి గంగుల కమలాకర్. తెరాస పార్టీ ప్రజల గుండెల్లోనుండి వచ్చిందని... తెలంగాణ ప్రజలు అభిమానించే ఇంటి పార్టీ తెరాస పార్టీ అని అన్నారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు కేవలం తమకు మాత్రమే ఉంటుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల కాలంలో... కాంగ్రెస్, బిజెపి, తెలుగుదేశం పార్టీలు వచ్చాయి పోయాయి... కానీ కరీంనగర్ అభివృద్ధి పై ఎవరికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే ఆలోచన వారికి రాకపోవడంతో... నగరం అభివృద్ధి చెందక... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారిందన్నారు. పక్కనే మానేర్ డ్యామ్ ఉన్నప్పటికీ... తాగు నీరు లేక... ఇక్కడి మహిళలు బిందెలు పట్టుకుని... ట్యాంకర్ల వెనుక పరిగెత్తిన రోజులను తలచుకుని ఆవేదనవ్యక్తం చేశారు. మా నీరు మాకు కావాలని... నేను సైతం పోరాటాలు... ఆందోళనలు చేసిన రోజులున్నాయని గుర్తు చేసుకున్నారు. కానీ... ఇప్పుడు స్వయం పాలనలో... సిఎం కెసిఆర్ కాళేశ్వరం వద్ద గోదావరికి కాలు అడ్డంపెట్టి... కాళేశ్వరం జలాలను తీసుకువచ్చి... మండుటెండల్లో సైతం చెరువులను మత్తళ్ళు దూకించారన్నారు. దీంతో బీళ్ళు పడ్డ భూములు సైతం సాగులోకి రావడంతో పాటు... నగర వాసులకు ప్రతిరోజు తాగునీటిని సరఫరా చేస్తుండడంతో... ఆడబిడ్డలు నీటికోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. ఇక రోడ్ల సంగతి తీసుకుంటే... నగరంలోని రోడ్లు చూస్తే... గ్రామీణ ప్రాంతాలను తలపించేవన్నారు. కానీ ఇప్పుడు కోట్లాది రూపాయలు వెచ్చించి... నగరంలో మట్టి రోడ్డు అనేది కనిపించకుండా... సిసి రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితులుండేవని... కాని ఇప్పుడు రెప్పపాటు కరెంట్ కూడా పోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఇక్కడి యువత ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా... ఐటి టవర్ ను అందుబాటులోకి తీసుకువచ్చి... ఉపాధి కల్పించాన్నారు. శాంతి భద్రతలు ఉంటే... గొప్ప గొప్ప కంపనీలు వస్తాయని... శాంతిభద్రతల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కలిసివచ్చిన కరీంనగర్ అంటే సిఎం కెసిఆర్ కు ఆది నుండి అభిమానమని... అందుకే ఏ కార్యక్రమాన్ని చేపట్టిన... ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నారన్నారు. . స్వయం పాలనలో అన్నివర్గాల ప్రజలు సంక్షేమంగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత సిఎం కెసిఆర్ దేనన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా... కళ్యాణలక్ష్మీ, కేసిఆర్ కిట్ పథకాలతో పాటు... బిసి బిడ్డలు చదువుకునేందుకు 256 గురుకులాలను ఏర్పాటు చేసి... లక్షా 50 వేల మంది విద్యార్థులకు... కార్పోరేట్ కు ధీటుగా విద్యనందిస్తున్నారన్నారు. నిర్వీర్యమవుతున్న కులవృత్తులను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలంగాణలో హక్కుల దారులం మేమేనన్న మంత్రి గంగుల... ఓట్లు అడిగే హక్కు మాకే ఉందన్నారు. రాష్ట్రంలోని 20 శాతం మంది ఇతర పార్టీల వైపు చూస్తే... 80 శాతం మంది ప్రజలు తెరాసకు అండగా ఉండి... సిఎం కెసిఆర్ ను ఆశీర్వదిస్తారన్నారు. తెలంగాణ ప్రజలు మా పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా... ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు. సమైక్య పాలనలో... అరిగోస పడ్డ తెలంగాణ ప్రజలు... స్వరాష్ట్రం కావాలని... తెలంగాణ సాధనకోసం... తయారు చేసుకున్న ఆయుధమే సిఎం కెసిఆర్ అని అన్నారు. భావితరాల భవిష్యత్తు... బడుగు బలహీనవర్గాల భవిష్యత్తు బాగుండాలంటే తెరాస పార్టీని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.

## ఉపాధి కల్పన కేంద్రంగా కాకతీయ విశ్వవిద్యాలయం



**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** ఉత్తర తెలంగాణాలోనే అతి పెద్ద విశ్వవిద్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయం. యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు 75 శాతం ప్రాంగణ నియామకాలు పొందినట్టు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర సెమినార్ హాల్ నందు జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల 2020-2021 విద్యా సంవత్సరానికి 193 మంది (75 శాతం) ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సర విద్యార్థినిలు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక 34 బహుళ జాతి సాఫ్ట్ వేర్ కంపెనీ లు ఐబీఎం, టిసిఎస్, ఇన్ఫోసిస్, మైండ్ ట్రీ, అక్సెంచార్, విప్రో, జెంక్యు, వేదాంత, కాప్ జెమిని, పెంటగాన్ స్పేస్ నిర్వహించిన పోటి పరిక్షలలో ప్రతిభ కనబరచి ప్రాంగణ నియామకాలు పొందారు అని అన్నారు. ప్రాంగణ నియామకాలు పొందిన వారిలో అత్యధిక జీతము 7.5 లక్షలు. ఈ ప్రాంగణ నియామకాలు గత సంవత్సరంతో పోల్చితే 58 శాతం పెరుగుదల ఉంది అన్నారు. ఇది ఇలా ఉంటె మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు నమ్రత, గౌతమి మరియు సహస్ర లు అమెరికా లోని వివిధ విశ్వవిద్యాలయ లలో ఎంఎస్ విద్యనూ అభ్యసించటానికి అవకాశం వచ్చింది అన్నారు. మొత్తం మీద ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విభాగం లో 100 శాతం, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ లో 69.8 శాతం, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో 30 శాతం ప్రాంగణ నియామకాలు పొందినట్లు, కోవిడ్ విపత్కర పరిస్థితిలో కుడా ప్రాంగణ నియామకాలు పొందటం అబినందనియం అని, మిగితా కళాశాలతో పోటిగా కళాశాల ముందుకు పోతుంది అని, రాబోవు రోజులలో మరింత శ్రద్ధ వహించి ప్రాంగణనియామకాల పై దృష్టి పెడతామని ఆచార్య రమేష్ తెలిపారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి శ్రీనివాసులు, కో ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి మల్లారెడ్డి, కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ఆచార్య పి వరలక్ష్మి, ఆచార్య టి శ్రీనివాసా రావు, ఆచార్య వి రామచంద్రం తదితరులు ఉన్నారు.

# సురక్షితంగా తల్లిదండ్రుల దగ్గరికి చేర్చిన పోలీసులు



**ఖానాపురం నేటిధాత్రి:**మండలంలోని సోమవారం సాయిత్రం 8 గంటల సమయంలో ఒక బాలుడు మంగళవారిపేట పరిధిలో అటు ఇటు తిరుగుతూ కనిపించడంతో స్థానికులు పిల్లవాడిని వివరాలు అడిగి తప్పిపోయినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ ఖానాపూర్ కి తిసుకురాగా ట్రైని ఎస్ఐ విశ్వాతేజ బాలుడి వివరాలు కనుకోనగ తన పేరు ఇస్మైల్ 13 సంవత్సరంలు తండ్రి పేరు సయ్యద్ తల్లి అభిద అని తెలిపి ,తమది విజయవాడ అని తెలపగా, సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కి వివరాలు అందించి చైల్డ్ హెల్ప్ లైన్ కేర్ ద్వారా బాలుడిని సంజీవని ఆశ్రమనికి తాత్కాలిక సంరక్షణ నిమిత్తం పంపి, బాలుడి గురించి వివరాలు ఎంక్వయిరీ చేయగా బాలుడి ఊరు బుధరావుపేట అని తండ్రి మీద అలిగి విజయవాడ వాళ్ళ అమ్మామా వాళ్ళ దగ్గరికి వెళ్ళడానికి ప్రయత్నించడాని తెలిసింది, వెంటనే తల్లిదండ్రులకు సమాచారం అందించి కేవలం 3గంటలలో ఆ బాలుడిని తల్లిదండ్రుల దగ్గరికి చేర్చడం జరిగింది అని ట్రైని ఎస్ఐ విశ్వ తేజ తెలిపారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ



**గూడూర్ నేటిధాత్రి:**గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో బద్రు తండ లో కరోనా బాధితులను వాంకుడోత్ మహేందర్ వారి మదర్ వాంకుడోత్ కాంతమ్మ భారతి లకు కరోనా సోకడంతో టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారిని కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని పలు సూచనలు చెప్పినారు చెప్పి వారికి మనోధైర్యం చెప్పడం జరిగినది పండ్లు చికెన్ కోడి గుడ్లు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి నూకల సురేందర్ యాదవ్ టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న మాల సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ నాయక్ గారు మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషా గారు పట్టణ ప్రధాన కార్యదర్శి తండ శ్రీహరి గౌడ్ కాల్ సాని వేణు మాధవ రెడ్డి వార్డ్ మెంబర్ వాంకుడోత్ రవి నాయక్ వార్డ్ నెంబర్ పద్మ రెడ్యా నాయక్ భూక్య సురేష్ నాయక్ భతుల వెంకన్న సంపంగి రామన్న బోడ ఎల్లయ్య మాదిగ భాష పాక నవీన్ వల్లెపు నాగరాజ్ వాంకుడోత్ సోమన్న నాయక్ ఓర్సు చిరంజీవి మాజీ వార్డ్ మెంబర్ వల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదానాన్ని ప్రారంభించిన కృష్ణ చైతన్య



**చెన్నారావుపేట నేటిధాత్రి:**మండలంలోని అక్కలచెడ శివారు హర్యా తండాలో గణపతి విగ్రహం దగ్గర తండా యువకులు ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని చెన్నారావుపేట మండల టి.ఆర్.ఎస్.నాయకుడు కంది కృష్ణ చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత గణపతి దగ్గర పూజ చేసి అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వినాయకుడి దగ్గర అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదావతు రాములు . వీరు,పుల్యా భద్రు,యువకులు బాదావతు సురేశ్,గణేశ్,రవి నాయక్,సతీశ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**వీణవంక నేటి ధాత్రి:** వీణవంక మండలం లో ని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండ్ల పోచమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పర్మాచించి వారి కుమారుడైన గుండ్ల సారయ్యకు గ్రామ సర్పంచ్ పోతుల నరసయ్య తక్షణ కార్యక్రమాల కోసం ?2000 రూపాయలు అందించడం జరిగింది ఇందులో ఎం పి టి సి కొండపల్లి లక్ష్మి. తెరాస గ్రామ అధ్యక్షుడు ఇట్ట వేన రాజయ్య . చింతల రాజయ్య. మాడ రవీందర్ రెడ్డి. చింతల విజయ రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

▸▸ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి



**చిట్యాల, నేటిదాత్రి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో గత వారం రోజులుగా కురుసున్నటువంటి అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలను చిట్యాల మండలంలోని కాల్వపల్లి గ్రామంలో వరద తాకిడికి కొట్టుకు పోయిన వరి పొలాలను బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా నష్టపోయిన టువంటి మిరప, వరి, పత్తి వివిధ రకాల పంటలు వేసిన టువంటి రైతులకు వెంటనే నష్టపరిహారం కింద ఎకరాకు 50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు అదేవిధంగా ఒక దిక్కు వర్షాలతో ప్రజలు లు అల్లాడుతుంటే మొద్దు నిద్ర లో ఉన్నటువంటి కెసిఆర్ గారు ఇప్పటికైనా కూడా ఎంత పంట నష్టం జరిగింది అనేదాని గురించి అధికారులను ఆదేశించకపోవడం శోచనీయమని ఆమె అన్నారు అదే విధంగా భూపాలపల్లి స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గారు ఇంతవరకు కూడా నష్టపోయిన టువంటి పంట పొలాలను పరిశీలించడం లో గాని లేదా రైతులకు నష్ట పరిహారం ఇవ్వడంలో గాని విఫలమయ్యారని కేవలం వారు తన సొంత ప్రయోజనాల కొరకే చూసుకుంటున్నారని ప్రజల సమస్యలు గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారని ఆమె అన్నారు ఇప్పటికైనా కూడా రైతులు ఎవరెవరు నష్టపోయారు సర్వే చేసి వారికి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు సయ్యద్ ,గాలి ఫ్ మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు ఐలయ్య బూత్ అధ్యక్షులు బీజేవైఎం మండల నాయకులు వెంకటేష్ రమణాచారి లింగయ్య రవీందర్ శంకర్ రాజు రఘు తదితరులు పాల్గొన్నారు

# కమిషనర్ చేతులమీదుగా రివార్డు



**ఖానాపురం నేటి ధాత్రి:**హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో రాగంపేట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు. హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తానే గత 17 సంవత్సరాల నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. అందులో కరోన ( కోవిడ్ -19 ) లాక్ - డౌన్ సమయంలో ప్రజలకు కరోన వ్యాధితో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న వారి కోసం,కరోన వచ్చి తగ్గినవారికి రక్తదానం మరియు ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందితో ప్లాస్మాదానం చేయించడం జరిగింది. లాక్ డౌన్ సమయంలో 95 రోజుల పాటు అన్నదానము మరియు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. కరోన అత్యవసర సమయంలో నేను స్వయంగా 5 సార్లు రక్తదానం చేయడం జరిగింది. మొత్తం ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేయడం జరిగింది. కరోన లాక్ డౌన్ సమయంలో తలసీమియా చిన్నారుల కోసం7 రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి ,500 యూనిట్స్ రక్తాన్ని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ హనుమకొండ వారికి అందించడం జరిగింది. ఇప్పటివరకు వివిధ అత్యవసర పరిస్థితులలో ఇప్పటి వరకు 4,905 మందికి ఉచితంగా రక్తం అందించడం జరిగింది. ఈ విధంగా కరోన ( కోవిడ్ -19 ) లాక్ - డౌన్ సమయంలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ,ప్రజల కోసం నేనుచేసిన సేవలను గుర్తించి నాకు వరంగల్ పోలీస్, కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి చేతుల మీదుగా రివార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ జోన్ డీసీపీ పుష్ప మేడం ఏఆర్ ఏసిపి లు శ్రీనివాస్ , నాగయ్య మరియు ఆపరేష

# కుటుంబాన్ని పరామర్శించిన హుస్సేన్ నాయక్



**గూడూరు నేటిధాత్రి:** అంబటి సోమయ్య ఇటీవలే మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర మోర్చా అధ్యక్షులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ వరంగల్ రూరల్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు అశోక్ రెడ్డి మోర్చా ఉపాధ్యక్షులు మాలోతు నాను నాయక్, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంపీటీసీ మదన్ , జిల్లా ప్రధానకార్యదర్శి చెల్పూరి వెంకన్న,మండల అధ్యక్షులు మోతిలాల్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు గుగులోత్ రాంబాబు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కఠినంగా శిక్షించాలి



**చెన్నారావుపేట నేటిధాత్రి** :హైదరాబాదు లోని చిన్నారి అత్యాచారానికి పాల్పడి నాలుగు రోజులు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం ఇప్పటికైనా ప్రభుత్వం కనులు తెరిచి చనిపోయిన చిన్నారికి ఆత్మ శాంతించేలా ఈ దుర్మార్గానికి పాల్పడిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని నర్సంపేట నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ యువజన కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేశారు. దుండగున్నీ వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించని యెడల యూత్ కాంగ్రెస్ పక్షాన నిరసన కార్యక్రమాలు న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు అదేవిధంగా పాపకి న్యాయం చేయాలని న్యాయ పోరాటం చేస్తున్న పావ తల్లిదండ్రుల మీద దౌర్జన్యంగా లాఠీ ఛార్జ్ కి పాల్పడినటువంటి పోలీస్ యంత్రాంగం మరియు ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం పావకి న్యాయం జరగకపోతే యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రగతి భవన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు

# దోషులను వెంటనే ఉరి శిక్ష విధించేలా చర్యలు చేపట్టాలి

♦ చైత్ర రబియా అత్యాచారం హత్య పై భగ్గుమన్న మండలం




**మహాదేవపూర్నేటిధాత్రి:**:భారతమాతను పూజిస్తూ స్త్రీ లను దేవతలుగా భావించి భారతదేశంలో స్త్రీలపై అత్యాచారాలు హత్యల పరంపర కొనసాగడంపై దేశంతో పాటు రాష్ట్రంలో చైత్ర రాబియా లా పై ఘోరాతి ఘోరంగా అత్యాచారానికి పాల్పడి వారిని హత్య చేయడం తో భగ్గుమన్న సమ సమాజం దోషులను వెంటనే ఉరి శిక్ష విధించేలా చర్యలు చేపట్టేందుకు మృతుల ఆత్మ శాంతి కొరకు శాంతి ర్యాలీ లతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులను ఉరి శిక్ష విధించేలా చర్యలు తీసుకోవడం కొరకు పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కుల సంఘాలు రాజకీయ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున చైత్ర రాబియా అత్యాచారం హత్యకు నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. కాళేశ్వరం తో పాటు సంద్రు పల్లి గ్రామాల్లో ర్యాలీలు కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టడం లాంటి కార్యక్రమాలను ను చేపట్టడం జరుగుతుంది . తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీల తో కలిసి ప్రధాన కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు చైత్ర రాబియా లపై జరిగిన అత్యాచారం హత్య కు పాల్పడిన నిందితులకు వెంటనే ఉరి శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు గుడాల అరుణ మాట్లాడుతూ తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంటగట్టి దోషులను శిక్షించాలని చేపట్టిన అటువంటి ఈ కార్యక్రమం చాలా హర్షనీయమని అన్నారు నేటి సమాజంలో మహిళలు అంతర్జాతీయంగా ఎదిగి దేశ ప్రతిష్టను నిలబెడుతున్న తరుణంలో మహిళలపై అఘాయిత్యాలు చేసి మహిళలను ఎదురుకుండా భయభ్రాంతులకు గురి చేయడం ఈరోజు మహిళలపై జరిగిన అఘాయిత్యాలు సాక్ష్యంగా మన ముందు ఉన్నాయని వారం పదిహేను రోజులకు ఒకసారి ఢిల్లీలోని సివిల్ డిఫెన్స్ అకాడమీ లో పనిచేస్తున్నహా రాబియా అదేవిధంగా 4 రోజుల క్రితం హైదరాబాద్ కు చెందిన చైత్ర ఇలా దేశంలో మహిళలపై అఘాయిత్యాలు చేసి యావత్ మానవజాతికి తలదించుకునేలా చేయడం జరుగుతుందని భారత దేశంలోని మహిళలకు ప్రతి ఒక్కరు తమ సోదరి తల్లి చెల్లిలా భావించినప్పుడు సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉంటాయని అమాయకమైన ఇద్దరి ప్రాణాలను బలిగొన్న నిందితులను శిక్ష కొరకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వారికి ఉరి ఇయ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ల అరుణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శ్రీపతి బాబు మాట్లాడుతూ ముస్లిం హక్కుల సంఘం తరపున నిందితులకు శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ర్యాలీ నిర్వహించడం ఎంతో గౌరవం గర్వకారణమని సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలకు ముందుగానే దేశ పౌరులుగా తమ బాధ్యతగా గుర్తించి సమాజంలో అగ్ని త్యాలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సామాజిక మాధ్యమం తో పలు సంఘటనలు చోటు చేసుకోవడం కూడా జరుగుతుందని సమాజంలోని యువకులకు మరియు ఇతర ప్రజలకు తప్పు పట్టాల్సిన అవసరం లేదని వారికి ఇలాంటి ఆలోచన ఉండదని కేవలం కొందరు మానసిక స్థితి కోల్పోయి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే వారని గుర్తించి ముందస్తుగా అఘాయిత్యాలు జరగకుండా వారిపై చర్య తీసుకోవాలని అలాగే రాబియా మరియు చైత్ర పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శ్రీపతి బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు పురుష ధర్మం మాట్లాడుతూ దేశంలో ఇస్లాం మరియు సనాతన ధర్మంలో స్త్రీల పాత్రను ఉన్నత స్థాయికి చూపించి వారి పట్ల ప్రేమ ఆప్యాయతను చూపడమే భారతదేశ సంస్కృతి అని అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ తన బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో అమాయక దళితులు ముస్లింలు అనే తేడా లేకుండా ఒక బీజేపీ నాయకుని ముందు ఒక దళితులు రావడం జీవించు కోని ఆ నాయకుడు తాళ్లతో బంధించి చిత్రహింసలకు గురిచేసి మృత్యువాత చేయడం జరిగిందని నరేంద్ర మోడీ పాలన తాలిబన్ల పాలనలో కనిపిస్తుందని అమాయక ప్రజలను ఆహార అలవాట్లతో సైతం కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం ప్రస్తుత భారత దేశ పరిస్థితిని చూస్తే రాబోయే తరాలకు ఎలాంటి సందేహం పోతుందో తెలియడం లేదని ఇర్షాద్ ధర్మం ఆవేదనచెందారు. ఆరు సంవత్సరాల అమ్మాయి ఒక డిఫెన్స్ లో పనిచేసే అమ్మాయి అగస్త్యునికి బడి అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండడం సిగ్గుచేటని స్వతంత్రం వచ్చిన 70 ఏళ్లలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని ఈ సంఘటనపై చెప్పేటందుకే మనసు రావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హంతకులను వెంటనే ఉరి శిక్ష విధించాలని వృషాద్రి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు తెలంగాణ ముస్లిం హక్కుల సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవించడం వారిపట్ల ప్రేమ ఆప్యాయతను చూపెడుతూ ప్రతి మహిళ తమ చెల్లి తల్లి నా భావించి వారికి గౌరవాన్ని ఇచ్చినప్పుడే సమాజంలో మరోసారి రాబియా చైత్ర ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని సంఘటనకు పాలు పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్. మహాదేవపూర్ గ్రామసర్పంచ్ శ్రీపతి బాపు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. ఉప్పసర్పంచ్ సల్మాన్ ఖాన్. మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ఈర్షద్ ఖాన్,పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఇబ్రహీము ఖాన్. మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్రార్, సయ్యద్ సాజిద్ గ్రంధాలయ డైరెక్టర్ మహేష్. మాజీ కో అప్షన్ నంబర్ ఆయుబ్. యూత్ కాంగ్రెస్ నాయుమ్. అక్బర్ వర్డ్ నంబర్ రవిచందర్ ఎస్ సి సెల్ టౌన్ అధ్యక్షులు మనోజ్. యువజన నాయకులు రవిచందర్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండీ అక్బర్ ఖాన్,యండీ రఫీ, అజ్మత్,హొ సయ్యద్ అన్వర్ , కాళేశ్వరం మాజిద్ కమిటీహొ అధ్యక్షుడు, సభ్యులు, గోదారి ముస్లిం యువకుల తో పాటు పలు కుల సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు ర్యాలీలో పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది

# విమోచన రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**దామెర ,నేటి ధాత్రి** :తెలంగాణ విమోచన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జంగిలి నాగరాజు.అన్నారు, జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో దామెర మండల తాహసిల్దార్ కు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరిపించాలని వినతి పత్రం అందజేశారు, ముఖ్య అతిథులుగా వరంగల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండిజితేందర్ రెడ్డి , హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ , తెలంగాణ ఏర్పడకముందు సీఎం కేసీఆర్ విమోచన దినాన్ని అప్పటి ప్రభుత్వాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండు సార్లు అధికారంలోకి వచ్చాక కూడా విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు జరపడం లేదని అన్నారు, ఈ కార్యక్రమంలో,జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీ రామ్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శులు గన్ను సతీష్, వేల్పుల రాజకుమార్ ,మండల ఓబీసీ మోర్చ్ అధ్యక్షులు పెంచాల జగన్ ,కీషన్ మోర్చా అధ్యక్షులు మెరుగు సంపత్ ,మండల కార్యవర్గ సభ్యులు దామెరుప్పుల నాగరాజు,మెరుగు శ్రీను,కన్నె కొమురయ్య,మాదాసు చిరంజీవి శ్రీకాంత్, దేవేందర్ ,పిట్టల రమేష్, భతుల నాగేందర్, పిడుగు అనిల్, సాంబరాజు,కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు

# వినాయక మండపం దగ్గర అన్నదానం



**కొడకండ్ల: (జనగామ)నేటిధాత్రి:** మండల కేంద్రంలోని పద్మశాలి బొంబాయి బజార్ లో వినాయక మండపం దగ్గర బొమ్మరబోయిన సోమయ్య ఆధ్వర్యంలో 9వ వార్డు సభ్యురాలు పసునూరి భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి



**నల్లబెల్లి నేటిధాత్రి:**సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి మండల అధ్యక్షుడు బొద్ది రెడ్డి ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భాజపా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పవన్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆనాటి ప్రభుత్వాలను డిమాండ్ చేసిన సీఎం కేసీఆర్ నేడు అధికారంలోకి రాగానే ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి విమోచన దినోత్సవాన్ని నిర్వహించడంలేదని ఆయన మండిపడ్డారు మన పక్కనున్న మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మళ్లీ రజాకర్ల పాలనను గుర్తు చేస్తున్నారని అన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటు కాకముందు ఒక మాట, తర్వాత ఒక మాట మాట్లాడడం సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ నాయకులకు మాత్రమే చెల్లుతుందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగానిర్వహించకపోతే సెప్టెంబర్17న రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొట్ల పవన్ , మామిండ్ల ఐలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

15-09-2021 బుధవారం



# కాజీపేట మండలంలో దొంగల హల్ చల్

➢ ఐదుకు పైగా దేవాలయాలలో చోరీకి యత్నం

➢వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు

**కాజీపేట, నేటిధాత్రి:** మండలం కడిపికొండ, మడికొండలోని ఐదుకు పైగా దేవాలయాల్లో దొంగలు తాళాలను పగులగొట్టి చోరీకి ప్రయత్నించారు. ఈ ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల మడికొండలోని టీఎన్జీవోస్ కాలనీలో జరిగిన దొంగతనాన్నీ మరువక ముందే పలు దేవాలయాల్లో చోరీకి దొంగలు యత్నించారు. నగదు, నగలు దేవాలయాలలో లేకపోవడంతో దొంగలు తాళాలు పగలగొట్టి వెళ్ళిపోయారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు రాత్రివేళల్లో పెట్రోలింగ్ ను పెంచాలని స్థానికులు తమ అభిప్రాయంను వ్యక్తం



చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసును నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.



# వాహన యజమానులకు నోటీసులు జారీ చేయాలి

▸▸మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారులను ఆదేశించిన సీపీ

▸▸పనితీరుపై పోలీస్ శాఖ గౌరవ మర్యాదలు అధారపడి వుంటాయి : పోలీస్ కమిషనర్

**కరిమాబాద్,నేటిధాత్రి:** మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి మంగళవారం సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా భాధ్యతలు చెపట్టిన అనంతరం పోలీస్ కమిషనర్ తోలిసారిగా మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి వివిధ కేసుల్లో స్టేషన్ అవరణలో వున్న వాహనాలను తక్షణమే సంబంధితి వాహన యజమానులకు వాహనాలు తీసుకపోవల్సిందిగా సూచిస్తూ నోటీసులు జారీచేయాల్సిందిగా కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ కౌంటర్ సిబ్బంది పనితీరుపై అరా తీయడంతో స్టేషన్ టెక్ విభాగం, కోర్టు, స్టేషన్ రైటర్ల పనీతీరును పోలీస్ కమిషనర్ సంబందిత విభాగాల సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో ప్రస్తావించడంతో పాటు నేరాల నియంత్రణతో, సిసి కెమెరాల పనితీరు, స్టేషన్ వర్టికల్స్ పనితీరుపై పోలీసు కమిషనర్ అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి, ప్రజలు మనపై వుంచిన నమ్మకానికి తగ్గట్లుగానే ప్రజలకు సేవలందించాలని. మన పనితీరుపై పోలీస్ శాఖ గౌరవ మర్యా దలు అధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలి పారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డిసిపి పుష్పా రెడ్డి, వరంగల్ ఎసిపి గిరికు మార్. ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్.ఐ కుమా రస్వామి వున్నారు.



**చట్టం ముందు అందరు సమానులే**

చట్ట పరిధిలో ప్రజలైన పోలీసులైన సమానమే అని పోలీస్ కమిషనర్ నిరూపించిన సంఘటన మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నందు జరిగింది. వివరాల్లో కేలితే పోలీస్ స్టేషన్ కు సందర్శించిన వేళ స్టేషన్ అవరణలో వున్న సిబ్బంది వాహనాల్లో కొన్నింటికి వాహనం ముందు నంబర్ ప్లేట్ తో మరికొందరికి హెల్మెట్ లేకపోవడం అగ్రహించిన పోలీస్ కమిషనర్ ప్రజలకు రూల్స్ తెలియజేసే పోలీసులం మనమే తప్పు చేస్తే ఎలాగాని సిబ్బందిని మందలిస్తు వారిపై ట్రాఫిక్ జరిమానా విధించాల్సిందిగా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులను అదేశించారు.

# విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**కాజీపేట, నేటిధాత్రి:** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్ గౌడ్ డిమాండ్ చేశారు. విమోచన దినోత్స వాన్ని అధికారికంగా నిర్వహిం చాలని కోరుతూ మంగళవారం కాజీపేటలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్ కు బీజేపీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేసి, నేడు అధికారంలోకి రాగానే ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి నిర్వహించడంలేదని మండిపడ్డారు. సెప్టెంబర్17న రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పార్టీ నాయకులందరం కలిసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పోరేటర్ జలగం అనిత, రంజిత్ రావు, నవనగిరి నిర్మల, చాంద్ పాషా, రామ్ మనోహర్, కోవెల జీవన్ ప్రకాష్, గంధసిరి శ్రీకాంత్, ఆకుల శ్రీకాంత్, చెన్నబోయిన శివ కుమార్, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, మల్లమారి గణేష్, రవిందర్ రెడ్డి, ముత్తోజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 17సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**హసన్ పర్తి,నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కడిపికొండ సంతోష్ రెడ్డి 66వ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల తహశీల్దార్ బండి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్ మాట్లాడుతూ టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఎంఐఎం కనుసైగలో నడుస్తుందని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ ఆదమరచి సేధతీరుతున్నాడని తెలంగాణను సాధించుకున్నాక బంగారు తెలంగాణ భవిష్యత్తుపై దెబ్బ తీస్తున్నాడని రజాకార్ల చేతుల్లో అసువులుబాసిన అమరులను రాష్ట్ర ప్రజలు మార్చేలా కెసిఆర్ వ్యవహరిస్తున్నాడని 17సెప్టెంబర్ ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కోరారు తెలంగాణ అమరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని,తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన 2022నాటికి నిర్మాణం చేపట్టాలని,రజాకార్ల చేతిలో బలైన వారి కుటుంబాలను అధికారికంగా సన్మానం చేసి వారిని ఆదుకోవాలని,రజాకార్లను తరిమికొట్టిన వీరబైరాన్పల్లి, వరంగల్ కోట,రేణికుంట కడివెండి,కామారెడ్డి,గూడెం పర్కాల, సూర్యాపేట,బీబీనగర్ తదితర ప్రాంతాల్లో విమోచనోద్యమ ఘట్టాలను పరిరక్షించాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామిగారు,జిల్లా కార్యదర్శి గుండెమీద శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్ల సంపత్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాంసుందర్,డివిజన్ ప్రధాన కార్యదర్శి తంగలపల్లి రమేష్,జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గరిగెమాధవి,అధికార ప్రతినిధి కందుకూరి సాయి చందు,మండల ప్రధాన కార్యదర్శి దూలం సురేష్,మండల కార్యదర్శి బొల్లం రంజిత్,తలపెల్లి బాలకృష్ణ,బీజేవైఎం మండల నాయకుడు బొజ్జ కుమార్,డివిజన్ కార్యదర్శులు దాట్ల సునీల్,పర్లపల్లి రాజకుమార్,గౌర్రె కుమార్,సీనియర్ నాయకులు తాళ్ళ రమేష్,దాసరి రాజు,గంట సత్యం,వీసం మహేందర్ రెడ్డి,దాది మధుసూదన్ బోడ సారంగపాణి, పోతరాజుప్రభాకర్,కంకణాల వరుణ్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మాక్షమ్మ గుండం ప్రక్షాళనకు చర్యలు గైకొనాలి

➢పీవోపీ విగ్రహాల నిమజ్జనంపై నిషేధం విధించాలి

➢వరంగల్ పౌర స్పందన వేదిక.



**సుబేదారి( హనుమకొండ జిల్లా) నేటిధాత్రి:** వరంగల్ పౌర స్పందన వేదిక అధ్వర్యంలో హన్మకొండలో నడిగడ్డన గల పద్మాక్షమ్మ గుండంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయకుండా పర్యావరణ నియంత్రణ మండలి చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేస్తూ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ కు మెమోరాండం సమర్పించటం జరిగింది. ఇంజనీర్ అందుబాటులో లేనందున కార్యాలయ సిబ్బందికి ఇవ్వడమైంది. ఈ సందర్భంగా పౌర స్పందన వేదిక కో–ఆర్డినేటర్ నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూపద్మాక్షమ్మ గుట్ట కింద జనావాసాల మధ్య గల పద్మాక్షమ్మ గుండంలో వినాయక చవితి,సద్దుల బతుకమ్మ,దసరా ,దీపావళి పండుగల సందర్భంలో పివోపీతో చేసిన విగ్రహాలను నిమజ్జనం గావించటం మూలంగా నీళ్లన్నీ విషతుల్యంగా మారి దుర్వాసన వెలువడటమే కాకుండా గుండంలో చేపలు,ఇతర జల జీవరాశులు చనిపోయి నీళ్ళపై తేలుతుండటం ప్రతి సంవత్సరం జరుగుతున్నదని ,ఇదే గుట్టపై ఉన్న పద్మాక్షమ్మ గుడికి వచ్చే భక్తులు ,ప్రతిరోజు వాకింగ్ (నడక)కోసం వచ్చే వృద్ధులు,స్త్రీలు,యువకులు,పిల్లలు గుండంనుండి వెలువడుతున్న దుర్వాసన భరించలేక రోగాల బారిన పడుతున్నా పట్టించుకున్న ప్రభుత్వ అధికారులెవ్వరూ లేక పోవటం విచారకరమన్నారు. నగరపాలక సంస్థ ,వైద్య ఆరోగ్యశాఖ కూడా కనీసం గుండం కాలుష్య కారకంగా మారుతున్నదని తెలిసినాపరిశీలన చేసి చర్యలు గైకొన్న దాఖలానే లేదు. ఇప్పటికైనా పర్యావరణ కాలుష్య నియంత్రణమండలి స్పందించి జనావాసాల మధ్య గుల పద్మాక్షి గుండం ప్రక్షాళన గావించుటకై మరియు ప్రజారోగ్య భద్రతకై తగిన పర్యావరణ కాలుష్య నియంత్రణ చర్యలు గైకొనాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్**

**కాజీపేట,నేటిధాత్రి:** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. 63వ డివిజన్ బాపూజీనగర్ కూరగాయల మార్కెట్ సమీపంలో శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మహ అన్నదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గణనాధుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెదరకోట రంజిత్, మర్యాల కృష్ణ, మిట్టపల్లి రవిందర్, శేఖర్, శ్రీనివాస్,



వెంకట్, బరిగల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీకి ఈ రాష్ట్రంలో చోటు లేకుండా చేస్తాం

**బీఎస్ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సినపల్లి కృష్ణ హెచ్చరించారు**



**వరంగల్ ,నేటిధాత్రి:** బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పోతన హాస్టల్‌లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్ర మానికి బిఎస్ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు సినపల్లి కృష్ణ ఈ కార్య క్రమంలో పాల్గొని పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు ఇంతవరకు రిలీజ్ చేయలేదని వారు అన్నారు. ఇప్పటి వరకు టీసీలు మెమోలు తీసుకోవ దానికి కాలేజీలకు వెళ్లిన విద్యార్థులకు టిసి మెమోలు ఇవ్వడంలేదని ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్పులు కళాశాల యాజమాన్యానికి పడకపోవడం వల్ల కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై అదనపు ఫీజు తీసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేసీఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రోత్సహించకుండా విద్యార్థుల భవిష్యత్తు గురించి దృష్టి పెట్టకుండా కేవలం ఎన్నికల కోసమే ఈ ప్రభుత్వం పథకాలు తీసుకు వస్తుంది తప్ప విద్యార్థుల భవిష్యత్తు గురించి గానీ రాష్ట్ర అభివృద్ధి గురించి గానీ దృష్టి పెట్టడం లేదని అలాగే ప్రభుత్వ ఆలోచనలు కొనసాగితే రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు టిఆర్ఎస్ పార్టీకి ఈ రాష్ట్రంలో చోటు లేకుండా చేస్తారని ఆయన అన్నారు రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు వాళ్ళ జీవితాలను తృణప్రాయంగా పెట్టి రోడ్ల మీదకు వచ్చి రాస్తారోకోలు ధర్నాలు చేసి లాఠీ దెబ్బలు , జైలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమం కోసం ఆత్మబలిదానం చేసుకుంటే ఆ అమరవీరుల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అనే విషయాన్ని కేసీఆర్ గారు మర్చిపోతున్నారు అని ఆయన అన్నారు ఇప్పటికైనా స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే రిలీజ్ చేసి పేద బడుగు బలహీన విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ పరీక్షల ఫీజు తేదీని పొడగించాలని మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించకుండా రెండవ సెమిస్టర్ పరీక్ష ఫీజు ఎలా తీసుకుంటారని అన్నారు . ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు భాస్కరి రాజేందర్ మరిపట్ల దిలీప్,మహేష్ రావు ,గణేష్ ముఖేష్, యాదగిరి, సింగపురం ప్రశాంత్, వంశీ, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్

వరంగల్, నేటిధాత్రి: వరంగల్ రైల్వే స్టేషన్ అడ్డా లోని ఆటో డ్రైవర్స్ కి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విధిగా అందరూ డాక్యుమెంట్ను క్యారీ లేదా ఎలక్ట్రానిక్ రూపంలో ఉండాలని, యూనిఫాం ధరించాలి, ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా రోడ్డుకు పూర్తిగా పక్కకు పెట్టుకోవాలని కౌన్సెలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ డేవిడ్.



# గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్, నేటిధాత్రి:** గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఐదవ రోజు గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో దేశాపేట్ రోడ్ లోని 80 ఫీట్ రోడ్డు వద్ద మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిధి గా వరంగల్ ట్రాఫిక్ సిఐ నరేష్ కుమార్ పాలుల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ రామారావు, ట్రాఫిక్ సిబ్బంది, గణపతి వర్తక కమిటి సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియామకం



**హనుమకొండ, నేటిధాత్రి:** సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దర్గా కాజీపేట్ కు చెందిన తీగల లక్ష్మణ్ గౌడ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ఇవ్వడం జరగింది. గత 20 సం. నుండి గౌడ కులస్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాకు ఈ పదవి ఇవ్వడము పట్ల సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్ సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నా నియమానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పులి మోహన్ గౌడ్, ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపతి గోపి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ పెల్లి రమేష్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎస్ఐ మరియు పిసి ఉద్యోగ పరీక్షలకు ఉచిత శిక్షణ

సుబేదారి (హనుమకొండ జిల్లా) నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగుల నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ కేంద్రం బీసీ స్టడీ సర్కిల్ వరంగల్‌లో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ పోటీపరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఈ నెల 15 వ తేదీ నుండి ప్రత్యక్ష తరగతుల ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం పి వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు అర్హులు అని ఆయన అన్నారు. కువైట్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .మరింత సమాచారం కోసం అభ్యర్థులు 0870- 25 7 11 92 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎం పి వి ప్రసాద్ తెలిపారు.

# కూడా చైర్మన్‌గా నార్లగిరి రమేష్‌ను నియమించాలి



**కాజీపేట,నేటిధాత్రి:** కాజీపేట ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నార్లగిరి రమేష్ ను కూడా చైర్మన్ గా నియమించాలని బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కాజీపేట పట్టణంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బర్కం రాంమ్మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిన బీసీలను అభివృద్ధి పర్చటంలో భాగంగా ప్రభుత్వ నామినేటెడ్ పదవి అయిన కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ (కూడా) చైర్మన్ గా నార్లగిరి రమేష్ ను నియమించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి ప్రభుత్వం అనేక కేసులు రమేష్ పై పెట్టినా వాటిని లెక్క చేయకుండా తనదైన శైలిలో పలు ఉద్యమాలు చేసిన చరిత్ర రమేష్ కు ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గతంలో వరంగల్ , హన్మకొండ వారికి అవకాశం కల్పించడం జరిగిందని ఈ సారి కాజీపేటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు వెలకంటి రాజ్ నంద, కమటం శ్రీనివాస్, దంచనాల రవీందర్ చారి,గుంటి మదుసూదన్,అబ్బోజు శంకరమూర్తి,ఎంపటి రవి తదితరులు పాల్గోన్నారు.

# నిందితుడుపై కఠిన చర్యలు తీసుకోవాలి



**గరిడేపల్లి,నేటిధాత్రి:** హైదరాబాద్ నగరంలో సింగరేణి కాలనిలో ఇటీవల జరిగిన ఆరు సంవత్సరాల గిరిజన బాలికపై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నిందితుణ్ణి వెంటనే అరెస్ట్ చేసి ఉరి శిక్ష అమలు చేయాలనీ చైత్ర కుటుంబనికి అండగా నిలవాలని వెంటనే ఎక్స్ గ్రేసీయా ప్రకటించాలని స్వేరో సర్కిల్ మండల అధ్యక్షులు అమరవరపు సతీష్ స్వేరో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళుగా మహిళాలపై ఈ దేశంలో రక్షణ లేకుండా పోయిందనీ ముఖ్యంగా దళిత, గిరిజన మహిళలపై అత్యాచారం, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని చట్టాలు మరియు ప్రభుత్వలు అగ్ర వర్ణాలవారికి ఒకరకంగా న్యాయం, పేదవారికి మరొక న్యాయం చేస్తుందని ప్రియాంక రెడ్డి కీ జరిగిన న్యాయం ప్రతి బాధిత కుటుంబాలకి జరగాలని చట్టాలలో విపక్షాత చూపారాదని గిరిజన కుటుంబనికి చెందిన ఆరు సంవత్సరాల పసి బిడ్డ చైత్ర అత్యాచారం హత్య చేసిన నిందితుడికి వెంటనే ఉరి శిక్ష అమలు చేసి ఆ కుటుంబనికి ప్రభుత్వం అండగా ఉండాలని అయన అన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా




**భూపాలపల్లి నేటిధాత్రి** :భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జిల్లా నోడల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిన్చి అంతరం ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడుతూ తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు ఇంటర్ విద్యార్థులు నుండి ఫీజులు దోచుకునే పనిలో పడిందని వారు వాపోయారు అదేవిధంగా ఇంటర్మీడియట్లో అడ్మిషన్ పేరుతో టీసీ పేరుతో అడివిందగ్గా భాష మారితే ఫీజు, గ్రూప్ మారితే ఫీజు బడుగు బలహీన వర్గాల విద్యార్థుల నుండి ఇలాంటి వాళ్లను తీసుకొచ్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకునది అని వారు ఆందోళన వ్యక్తం చేశారు అదేవిధంగా అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయకుండా గెజిట్ టీచర్లను తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల కళాశాలలో పూర్తిస్థాయిలో విద్యాబోధన జరగడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా విద్యార్థుల నుండి పీజు లు స్కూల్ ఏ పక్రియ ఏదైతే ఉందో దాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల భారత విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వేణు రాజు స్మరన్, చేరత్,రాజు,జగదీష్,సంతోష్,మహేష్,గణేష్ తదితారలు పాల్గొన్నారు

# ప్రయాణికుల ప్రాంగణం ప్రారంభం




**చెన్నారావుపేట నేటిధాత్రి** :మండలంలోని యెల్లయగూడెం గ్రామంలోని ఉపసర్పంచ్ కండికొండ విజయ్ తండ్రి కండికొండ సాంబయ్య సంవత్సరికం పురస్కరించుకొని తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రయాణ ప్రాంగణం నిర్మించారు ఇట్టి బస్ షెల్టర్ ప్రయాణ ప్రాంగణం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఐ శీలం రవి హాజరై వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు ఈ ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా గ్రామ స్తులకు ఈ షెడ్డును నిర్మిచిన విజయ్ ని ఎస్ఐ అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద జయ జనార్ధన్ ఎంపిటిసి రామబాయ్ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్ మంచాల సరిత వెంకటేశ్వర్లు వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



**భూపాలపల్లి నేటిధాత్రి** :భూపాలపల్లి లోని స్థానిక నర్సింగ్ హెూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ. డా.ఎం.కొమురయ్య, రేడియోలజిస్ట్, గైనేకాలజిస్ట్ రెఫరెన్స్ లేకుండా స్కానింగ్ లు చేయవద్దని, అవసరమైన గర్భిణి స్త్రీలకు మాత్రమే స్కానింగ్ చేయాలని, స్కానింగ్ చేసేటప్పుడు గర్భిణి స్త్రీ యొక్క అనుమతి(కాన్సెన్ట్)నంతకం తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా లింగ నిర్ధారణ చేయవద్దని, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షల చట్టం1994 (పి.సి.పి.ఎన్.డి.టి.యాక్ట్) ప్రకారం గర్భంలో పెరుగుతున్న పిండం గురించి లింగ నిర్ధారణ వరీక్షలు చేయుడం చట్టవిరుద్ధం , గర్భస్రావాలు ( భ్రూణ హత్య) లను ఆపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పి.సి.పి. ఎన్.డి.టి.యాక్ట్ ను చట్టం చేసిందని, ఈ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే డాక్టరుకు, చేయిస్తే ఆ కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తారని , డాక్టర్లు, దయాజ్ఞాస్టిక్ సెంటర్లు నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో పాటు చట్టాన్ని గౌరవించాలని డిప్యూటి డిఎం.హెచ్.ఓ. డా.ఎం.కొమురయ్య తెలిపారు. గర్భిణి స్త్రీలు టెన్షన్ పడవద్దని, ఆరోగ్యం పట్ల, తీసుకోవాల్సిన మందులు, ఆహారం, విశ్రాంతి గురించి డాక్టర్లు మంచి సలహాలు ఇవ్వాలని,డెలివరీ ప్లాన్ గురించి, తల్లి పిల్లల క్షేమం గురించి ముందస్తుగా వారిని సిద్ధపరచాలని , స్కానింగ్ రిపోర్టులు లు ఏరోజువి ఆరోజు పి.సి.పి.ఎన్.డి.టి.పోర్టల్ ఆన్లైన్ లో నమోదు చేయాలని,' ఇచట గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయబడదు, ఆడ మగ అందరూ సమానమే' నని తెలిపే పోస్టర్లు, లేదా పెద్దగా రాసి పెట్టాలని , ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.శ్రీదేవి తెలిపారు.స్కానింగ్ సెంటర్ రిపోర్టులు, రిజిస్టర్లు, ఫారం.ఎఫ్ ను పరిశీలించారు. వారితో పాటు డి.పి.హెచ్.ఎన్.ఓ. వెంకటమ్మ, మాస్ మీడియా ఆఫీసర్ అన్వర్ వున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ెక్కొండ ,నేటిధాత్రి:** హైదరాబాదులో చిన్నారి చైత్ర ను అత్యాచారం చేసిన నిందితుడిని వెంటనే పట్టుకొని కాల్చి చంపాలని బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా గా బిజెపి మండల అధ్యక్షుడు సింగరపు సురేష్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ చిన్నారి చైత్ర మరణానికి కారకుడైన దోషిని వెంటనే పట్టుకొని ప్రజల మధ్యలో కాల్చి చంపాలని చైత్ర అత్యాచారం జరిగి ఎన్ని రోజులు గడుస్తున్నా టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉన్నదని చైత్ర గిరిజన బిడ్డ కావడమే కారణమని ఇంతవరకూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన మహిళల ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎంపీలుగా పనిచేస్తున్న ఏ ఒక్కరు కూడా ఈ ఉదంతంపై నోరుమెదపడం లేదని దొరల పాలనకు ఇది ఒక నిదర్శనం అని కెసిఆర్ నియంతృత్వ ధోరణి ఇది ఒక నిదర్శనంగా కనిపిస్తుందని చిన్నారి చైత్ర కుటుంబానికి న్యాయం జరిగేంత వరకూ బిజెపి పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుంకరబోయిన ఐలయ్య, తాళ్లూరి లక్ష్మయ్య, శ్రీరంగం శ్రీనివాస్ ,భక్ష నాయక్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు చందు నాయక్, అనిల్ నాయక్ ,మండల బీజేవైఎం అధ్యక్షులు అనిల్ కుమార్ గౌడ్, సింగారం చిరంజీవి, ఎరుకల సాయిబాబా, నాయిని అశోక్, ఆవుల రాజు, భాస్కర్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక



**చెన్నారావు పేట నేటిధాత్రి:** డెమొక్రటిక్ టీచర్స్ పెడరేషన్, చెన్నారావు పెట్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మండలం లోని జల్లి ఉన్నత పాఠశాల లో జరిగింది. హెడ్ మాస్టర్ సరళ. అధ్యక్షత వహించగా చెన్నారావు పేట్ మండల శాఖ కు కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడు అంగోత్ భద్రయ్య ఉపాధ్యక్షు లుగా వెంకటయ్య. విజయ.ప్రధాన కార్యదర్శి యకయ్య. కార్యదర్శులు. నల్ల రవి.నాగరాజు .కుమారస్వామ జిల్లా కౌన్సిలర్ కొమురయ్య మంజుల రాణి.ఆడిట్ కమిటీ సిరాజుద్దీన్. కట్ట స్వామి. రవి ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా యకయ్య ,రాష్ట్ర కౌన్సిలర్ పరిశీలకులు గా కొమ్మలు,జిల్లా కార్యదర్శి హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో సంఘా సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో

## పోషకహార వారోత్సవాలు



**చెన్నారావుపేట నేటిధాత్రి:**మండలంలోని అక్కల్ చెడ గ్రామం కట్టయ్యపల్లె లో సెక్టార్ లెవెల్ ఏ డబ్ల్యూసీ లో అంగన్వాడీ సెంటర్లలో పోషకహార వారోత్సవాలలో అన్న ప్రాసన మరియు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని సూపర్ వైజర్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ సిడిపిఓ రాధికలు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు పౌష్టికహారం తినటం వలన గర్భిణీలు మరియు బాలింతలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆకు కూరలు క్రమం తప్పకుండ తిని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు కార్యక్రమంలో ఏసిడిపిఓ విద్య వార్డ్ సభ్యులు జున్నుతుల శ్రీధర్ రెడ్డి మాచర్ల అనూష ఏడబ్లుటీఎస్ మంజుల సునీత దేవమ్మా రాగి లక్ష్మీబాయి సరోజ శౌరీలు విజయ బర్ల కమల సుజాత భారతి మాధవి సుగుణ జ్యోతి ఆశ కార్యకర్తలు విజయ మంజుల తదితరులు పాల్గొన్నారు

# అవగాహన సదస్సు



**నడికూడ నేటి ధాత్రి:** మండల కేంద్రంలోని హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించడం మరియు పోషణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అలాగే వ్యాసరచన పోటీలు పిల్లలచే వ్రాయించడం జరిగింది. మరియు యోగ, హ్యాండ్ వాష్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కళావతి, సంపూర్ణ, వినోద, అనిత, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**మహాదేవపూర్-నేటిధాత్రి:**తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిన సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారు. మంగళవారం రోజున బీజేవైఎం మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ సామాజిక మాధ్యమం ద్వారా ఒక ప్రకటన జారీ చేయడం జరిగింది. ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆనుకుని ఉన్న మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన 8 జిల్లాలలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రం లోని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు సహకార మైన రోజును రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయి అధికారికంగా నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ ఉద్యమ సమయంలో లో అప్పటి ప్రభుత్వాలను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు పలుమార్లు డిమాండ్ చేసి ఇప్పుడు మాత్రం యువజన దినోత్సవాన్ని ఎందుకు విస్మరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మరో రెండు రోజుల్లో తెలంగాణ విమోచన దినోత్సవం వస్తున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే అధికారికంగా ప్రకటించి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఉ రాజ కీయ పార్టీలు ఇతర సంఘాలు సైతం అధికారికంగా నిర్వ హించేలా ఆదేశాలు జారీ చేయాలని మనోజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ముగ్గుల పోటీల కార్యక్రమం



**నర్సంపేట, నేటిధాత్రి** :గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టంలోని మార్కండేయ కాలనీలో మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు వివిధ రకాల రంగవల్లులతో పాల్గొన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా వివిధ రకాల రంగవల్లులను ప్రదర్శించారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాతరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు బహుమతులు అందజేశారు .మహిళలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ సుజాతరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, సిద్ధ రాధిక,పుట్ట కవిత స్వప్న మార్కండేయ కాలనీ ఉపాధ్యక్షులు ఆడెపు కోమ్మలు కోశాధికారి . పెండెం శివానంద్,. కార్యదర్శి సుభాష్ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు. బహుమతుల దాత పెండెం రాజేశ్వరి, ఫీల్డ్ దాత కోదాటి అనిత గోపికృష్ణలకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ విమోచన దినోత్స

## అధికారికంగా నిర్వహించాలి



**భీమదేవరపల్లినేటిధాత్రి** : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో భీందేవరపల్లి మండల తహశీల్దార్ ఉమారాణి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భాజపా వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గారు పాల్గొని తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఎంఐఎం కనుసైగలో నడుస్తుందని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ ఆదమరచి సేధ తీరుతున్నాడని తెలంగాణను సాధించుకున్నాక బంగారు తెలంగాణ భవిష్యత్తుపై దెబ్బ తీస్తున్నాడని రజాకార్ల చేతుల్లో అసువులుబాసిన అమరులను రాష్ట్ర ప్రజలు మార్చేలా కెసిఆర్ వ్యవహరిస్తున్నాడని 17సెప్టెంబర్ ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కోరారు తెలంగాణ అమరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని,తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన 2022నాటికి నిర్మాణం చేపట్టాలని,రజాకార్ల చేతిలో బలైన వారి కుటుంబాలను అధికారికంగా సన్మానం చేసి వారిని ఆదుకోవాలని,రజాకార్లను తరిమికొట్టిన వీరబైరాన్పల్లి, వరంగల్ కోట,కొత్తకొండ. ముత్తారం తదితర ప్రాంతాల్లో విమోచనోద్యమ ఘట్టాలను పరిరక్షించాలని తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాచర్ల కుమార్ గౌడ్. గుండెల్లి సదానందం. సుధాకర్ రావు. సారయ్య. దుర్గసింగ్. మెట్టు అశోక్ రావు. ఉషాకోయిల కిషన్. ముంజల నారాయణ. గంప సురేష్. తీగల రాజు. చీదురాల రమేష్. సతీష్. బొల్లంపెల్లి శ్యామ్. మధుకర్. పవన్. పోల్ అశోక్. బిక్షపతి. పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్స్‌ను రెన్యువల్ చేయాలి



**సిద్దిపేట నేటి ధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చలర్స్ ని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం సిద్దిపేట జలా ప్రతినిధి బృందం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1658 మంది గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్స్ గా పని చేస్తున్నరన్నారు.వీరిని ప్రతి సంవత్సరం ప్రభుత్వ రెనువల్స్ చేయాలి కానీ వారిని రెనువల్స్ చేయకపోవడం వలన ఈ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యి విద్యార్థులు కళాశాలకు వస్తున్న పాఠాలు బోధించే వారు లేక కాలం వెళ్లదీసి ఇంటికి వెళ్లిపోవడం జరుగుతుందన్నారు. ఇలా జరగడం వలన ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు కావున వీరిని వెంటనే రినువల్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి విద్యానాథ్,సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఎస్ఆర్ఎస్పీ నీరు అందించాలి



చెన్నారావు పేట నేటిధాత్రి :మండలం లోని బోడమాణి క్యంతండా గ్రామ పంచా యతీలోఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్వారా దాదాపుగా 100 ఎకరాలు రైతుల పొలాలు చెలుకలు పారు కుంటూ ఎల్లయ్యగూడెం చెరువుకు నీరుపోయి చెరువు నింపడానికి ఒక ఓటి మంజూరు చేయాలని ఇరిగేషన్ ఏఈ శ్రుతి కి విస్తరిస్తున్న సర్పంచ్ బోడ ఆనంద్ ఈ కార్యక్రమంలో చించవత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు

# మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే



ధర్మసాగర్,నేటిధాత్రి:ధర్మసాగర్ మండల కేంద్రంలోని పునీత అంథోని దేవాలయం (సెయింట్ అంథోని చర్చ్) లో మంగళవారం జరిగిన డీకన్ గంగరాపు అనుకిరణ్ గురుపట్టాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఫా.అనుకిరణ్ ను ఆశిర్వదించి, పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలను తెలియచేశారు. బిషప్ ఉడుముల బాలతో పాటు పలువురు ఫాదర్లు అనుకిరణ్ కు ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మండల రైతు బంధు కన్వీనర్ సోంపేల్లి కరుణాకర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, వరంగల్ మార్కెట్ వైస్ ఛైర్మన్ కాలేరు కరంచందు, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు జుబేధాలాల్ మహమ్మద్, ఎంపీటీసీ బొడ్డు శోభ, యాద కుమారస్వామి, అక్కినపల్లి స్వర్ణలత,బాలురాజ్, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు సోమయ్య, కొలిపాక రజిత, ఉపసర్పంచ్ బొడ్డు అరుణ , మండల ప్రధాన కార్యదర్శి బెరె హరీష్ , మండల నాయకులు కొలిపాక రమేష్ , బొడ్డు ప్రభుదాస్, దైవజనులు , గురువులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో కరోనా వ్యాక్సిన్ క్యాంపు

**చిట్యాల, నేటిదాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజు గ్రామపంచాయతీ పరిధిలో కరోనా వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని చిట్యాల ఇంచార్జి సర్పంచ్ ఎరుకుల పాట పూర్ణచంద్రరావు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు కరోనా వ్యాక్సిన్ మొదటిరోజు తీసుకున్నవారు మరి యు రెండవ డోసు తీసుకునేవారు



తమ ఆధార్ కార్డులతో వచ్చి వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు ఈ ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**శాయంపేట, నేటిధాత్రి:** స్త్రీ జాతిని గౌరవిస్తూ స్త్రీలను మాతృమూర్తులుగా పూజించే దేశంలో స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, అభంశుభం ఎరుగని చిన్నారులపై మానవ మృగాల పైశాచిక సంఘటనలను ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్చేస్తున్న ప్రజలు . సైదాబాద్ సింగరేణి కాలనీ లో చైత్ర అనే ఆరు సంవత్సరాల గిరిజన బాలికపై అత్యంత పాశవికంగా జరిగిన ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని నిందితు డికి ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకో వాలని పత్తిపాక అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీసి చిన్నారి చైత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళలర్పిం చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొల్లేపెల్లి ప్రసాద్



మాట్లాడుతూ సంఘటన జరిగి నాలుగు రోజులు కావస్తున్నా పూర్తి స్థాయి విచారణ చేయకపోవడం బాధాకరమన్నారు. ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితుడిని 24 గంటలలో ఉరి తీసే విధంగా కొత్త చట్టం తీసుకు రావాలని కోరారు. బాధితురాలి కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొంగర స్టాలిన్, ప్రధాన కార్యదర్శి నాగుల ప్రశాంత్, సహాయ కార్యదర్శి దుబాసీ రాజు, అనిల్, కోశాధికారి మొగ్గ రాజు, గేమ్స్ సెక్రెటరీ నాలికే తరుణ్, సభ్యులు మొగ్గ నరేష్, దుభాసి హర్షవర్ధన్, ఒంటేరు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కి మదర్ తెరిసా అవార్డు



**నేటిధాత్రిగూడూరుజ:** గూడూరు మండలం లోని లక్ష్మం పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బానోతు మంగీలాల్ మదర్ తెరిస్సా జాతీయసాధ్యి అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ అవార్డుకు ఎంపిక చేశారు హైదరాబాద్లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ బండ ప్రకాష్ చేతుల మీదుగా అవార్డు బహుకరించిన ట్లు తెలిపారు సామాజిక సమస్యలు రైతు కూలీల వేతనాలపై పోరాటాలు చేయడమే కాకుండా పార్టీని స్థాపించిన క్రమంలో తమ సేవలను గుర్తించి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ అవార్డు ఎంపిక చేసిందని తెలిపారు.

## విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

**ధర్మసాగర్, నేటిధాత్రి:** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేసి, నేడు అధికారంలోకి రాగానే ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి నిర్వహించడంలేదని మండిపడ్డారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు



విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్వహించకపోవడం సరైంది కాదని అన్నారు. మండల అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఒక మాట, తర్వాత ఒక మాట మాట్లాడడం సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ నాయకులకు చెల్లుతుందని అన్నారు. సెప్టెంబర్17న రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పార్టీ నాయకులు విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గాజుల సంపత్ కుమార్, గాజ కిషన్, మండల ఉపాధ్యక్షులు సౌదర్పల్లి బిక్షపతి, గాజ వెంకటేష్ ఆవుల నరేష్, సందీప్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**గరిడేపల్లి,నేటిధాత్రి:** హైదరాబాద్ నగరంలోని సింగరేణి కాలనిలో ఇటీవల జరిగిన ఆరు సంవత్సరాల గిరిజన బాలికపై అత్యంత పాశవి కంగా అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన నిందితుణ్ణి వెంటనే అరెస్ట్ చేసి ఉరి శిక్ష అమలు చేయాలనీ సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల హెల్పింగ్ హాండ్స్ టీమ్ అధ్యక్షుడు చంటి గౌడ్ అన్నారు. మంగళవారం మండల హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు చంటి గౌడ్ మాట్లాడుతూ చైత్ర కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి వెంటనే ఎక్స్ గ్రేసీయా ప్రకటించా లని డిమాండ్ చేశారు.



అలాగే గత కొన్ని ఏళ్ళుగా మహిళలపై ఈ దేశంలో రక్షణ లేకుండా పోయిందనీ ముఖ్యంగా దళిత, గిరిజన మహిళలపై అత్యాచారం, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని చట్టాలు మరియు ప్రభుత్వాలు అగ్ర వర్ణాలవారికి ఒకరకంగా న్యాయం, పేదవారికి మరొక న్యాయం చేస్తుం దని ప్రియాంక రెడ్డికీ జరిగిన న్యా యం ప్రతి బాధిత కుటుంబాలకి జరగాలని చట్టాలలో విపక్షాత చూపారా దని అన్నారు.

## నిందితుడిని రోడ్డుపై ఉరితీయాలి

**కమలాపూర్ నేటిధాత్రి:** హైదరాబాదులోని సింగరేణి కాలనీలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని ఉరితీయాలని భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షులు పుస్కూరి రాంబాబు డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ అభంశుభం తెలియ ని ఆరు సంవత్సరాల చిన్నా రిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు రాజును కఠినంగా శిక్షించా లని కోరారు.ఇలాంటి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నా యని రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. అదే విధంగా చిన్నారి కుటుంబానికి 50 లక్షల రూపాయలు



ఆర్థిక సాయం కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 3 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఓదార్పుకాదు ఎన్కౌంటర్ కావాలి

**ఖానాపురం, నేటిధాత్రి:** మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ప్రకాష్ రావు అధ్యక్షత న,మానవ మృగంచే హత్య కావించబడ్డ గిరిజన బిడ్డ 6 సంవత్సరంల చైత్ర అనే పాపను హత్యచేసిన నిందితుడు రాజును కఠినంగా ఉరితీయాలని కోరారు, లేదంటే ఎనుకౌంటర్ చేయాలి, అని అన్నారు.అనంతరం కుమారి చైత్రకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలకృష్ణ నాయక్, వేపచెట్టు తండా, సర్పంచ్ పద్మావతి వెంకన్న, అయోధ్య నగర్, సర్పంచ్ అశోక్, చిలకమ్మ తండ సర్పంచ్, వెంకన్న, కొత్తూరు సర్పంచ్, అశోక్ రమ, బండమీది మామిడి



తండా, సర్పంచ్ లక్ష్మీ బాలరాజు, మాజీ జెడ్పిటిసి బాలునాయక్, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, మాజీ సర్పంచ్ జెర్రిపోతుల వెంకటేశ్వర్లు, మంగళవారిపేట, సర్పంచ్ లావుడియా రమేష్, నాజీ తండా వార్డ్ నెంబర్ దా నరేష్ మరియు ఇతరులు ఎంపిడిఓ సుమనవాణి,ఎంపీవో పర్వీన్ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ మరియు పెట్రోల్ ధరలకు నిరసనగా ధర్నా

**కొత్తగూడ, నేటి ధాత్రి:** నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనై జింగ్ సెక్రటరీ చల్లా నారాయణ రెడ్డి, కొత్తగూడ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరబోయిన మొగిలి, ఎంపీపీ భానోత్ విజయ రూప్ సింగ్ ,జెడ్ పిటిసి పులసం పుష్పలత శ్రీనివా స్,నాయకులు కందిమల్ల మధుసూదన్ రెడ్డి ,లావణ్య వెంకన్న ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్ , కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణదీ ర్, నాయకులు భూక్య శంకర్, భానోత్ రవీందర్, రాజం సారంగం ,మౌలా నా ,బట్టు ఇంద్రమ్మ



,షేక్ పాష ప్రశాంత్ యాదవ్ ,బొల్లు రమేష్, కో ఆప్షన్ సభ్యుడుసయ్యద్, ఎంపిటిసి లు పేనుక వెంకన్న, భైర బోయినస దానందం, బుర్కా పుష్పలత నరేందర్, వెల్దండి వేణు ,కొత్తపల్లి సర్పంచ్ రజిత సూర్య, తురుసదామోదర్, గుమ్మడి సమ్మయ్య, పిఏసిఎస్‌సి సొసైటీ డైరెక్టర్ భువనగిరి యాకయ్య ఇంకా ముస్మి అమృతండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు వెంటనే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు



**ధర్మసాగర్,నేటిధాత్రి:** ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామంలో పోషకాహార వారోత్సవాలు అంగన్వాడీ టీచర్ కోమలత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మంజుల హాజరై గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలను వివరించారు. తక్కువ ఖర్చుతో మన చుట్టూ నిత్యం లభించే వస్తువుల్లో లభించే పోషకాలపై అవగాహనను కల్పించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత, ఏఎన్ఎం విజయ, సునీత, రవిందర్, ఆశాలు రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ‘సాక్షి’ ఆర్సీ ఇంఛార్జీ నాగిరెడ్డికి పితృ వియోగం

**మిర్యాలగూడ,నేటిధాత్రి:** మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామానికి చెందిన మిర్యాలగూడ సాక్షి ఆర్సీ ఇంఛార్జీ మల్లె నాగిరెడ్డి తండ్రి అమృతా రెడ్డి (80) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తడకమళ్ల గ్రామంలోని అమృతా రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం అమృతా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి రమేష్, వైస్ ఎంపీపీ అమరావతి



సైదులు, సర్పంచ్ చౌగాని భిక్షం గౌడ్, టీయూడబ్ల్యుజేహెచ్143 జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ అస్లాం, జర్నలిస్టులు అయ్యూబ్, నాగాచారి, రమేష్, నాజీముద్దీన్, మౌలాలీ, బొంగరా ల మట్టయ్య, పేర్ల వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, టీఆర్ఎస్ యువజన నాయకులు గయాస్, తదితరులు అమృతా రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**వేలేరు, నేటి ధాత్రి:** సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవంగా పరిగణించి అధికారికంగా నిర్వంచాలని జిల్లా కార్యదర్శి గురజాల వీరన్న అన్నారు.మంగళవారం బీజేపీ శ్రేణులు తో కలిసి తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజును విమోచన దినోత్సవంగా పరిగణించాలని అన్నారు.కార్యక్రమంలో కారం రాజిరెడ్డి ,కాత్రేవుల రాజు యాదవ్, రాజమౌళి, రవి,మల్లేష్,కుమార్,లక్ష్మి నారాయణ,సంపత్,సతీష్, హరీష్,సుదర్శన్ లు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న-మల్లికార్జున్ రావు

**హుజూర్నగర్,నేటిధాత్రి:** మంగళవారం పట్టణంలోని 22 వ వార్డులో శ్రీ లక్ష్మీనరసింహ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లో భాగంగానే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఇంత ఘనంగా గణేశ ఉత్సవాలను



నిర్వహించడం చాలా మంచి శుభ పరిణామమని దేవుడు ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సలగంటి జ్ఞానయ్య, ఎన్నం వరప్రసాద్, ఎన్నం వేణుగోపాల్, సమ్మెట సుబ్బరాజు, సలిగంటి గణేష్, ఎన్నం పద్మ, బత్తిని వెంకటమ్మ, బూదూరు పద్మ, యాకయ్య, గొట్టిముక్కుల రాములు, నేపాలు, ఎన్నం కేశవ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్

**మేడ్చల్, నేటిధాత్రి:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం గౌతంనగర్ 141 డివిజన్ పరిధిలోని పలు వినాయ క మండపాలను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సందర్శి ంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా నవరాత్రులు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు నిర్వాహకులు వెంకట్, అశోక్, శివ, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.



## అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది



**కాజీపేట,నేటిధాత్రి:** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. 63వ డివిజన్ బాపూజీనగర్ కూరగాయల మార్కెట్ సమీపంలో శ్రీలక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మహ అన్నదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గణనాధుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బెదరకోట రంజిత్, మర్యాల కృష్ణ, మిట్టపల్లి రవిందర్, శేఖర్, శ్రీనివాస్, వెంకట్, బరిగల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవం

**నడికూడ నేటి ధాత్రి:** మండలంలోని రాయపర్తి గ్రామంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జెడ్పిటిసి కోడపాక సుమలత అనంతరం మాట్లాడుతూ మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ లతో ఉపాధి అవకాశాలు పెంపొందించవచ్చని అన్నారు.గ్రామంలోని పెళ్లయి, చదువు కున్న మహిళలు,చదువు అయిపోయి ఇంటివద్ద ఉన్నవారు నేర్చుకోవాలి అని కోరారు.సర్వోదయ సంస్థ మహిళ కోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమ ని,మరింతగా సంస్థ కార్యక్రమాలు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు అనసూర్య మాట్లాడుతూ మహిళలు ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని,మహిళా ఆర్థికఅభివృద్ధికి దోహదపడాలని అన్నారు. సర్వో




దయ సంస్థ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి మహిళలనూ ఆర్థికంగా అభివృద్ధి చేయుటకు వృత్తి నైపుణ్య శిక్షణలు ఏర్పాటు చేసి వారి నైపుణ్యం పెంపొందించి మహిళలకు ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తుంది. ఇప్పటివరకు సంస్థ 4500 మహిళలకు శిక్షణలు ఇప్పించారని తెలిపారు, శిక్షణా అనంతరం ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ అందిస్తాం అని తెలిపారు. రాయపర్తి సర్పంచ్ రావుల సరిత మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో శిక్షణ కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని, ఈ అవకాశం అందరూ ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశం పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీలత, సంస్థ సిబ్బంది కవిరాజ్, ఇందిరా, రవి, శ్రీలత, మండల సమాఖ్య అధ్యక్షులు రాధ, ప్యాక్స్ మాజి డైరెక్టయిర్ మల్లారెడ్డి ,కోఓషన్ మెంబెర్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## యువత యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**నెక్కొండ, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి తిరుమల్ నాయుడు ,ఎస్ఐ నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి లుహాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాలను జరిపిస్తామని భక్తులు



అత్యంత నమ్మకంతో భక్తిశ్రద్ధలతో గణనాధుని కొలుస్తారని ఇక్కడ నమ్మకంతో కోరిన కోరికలను గణనాథుడు తీరుస్తాడని భక్తులు నమ్ముతారని ఎంతో ప్రసిద్ధి గాంచిన వినాయకుడిగా పేరు పొందిన గణనాథుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి, యువత యూత్ ఉపాధ్యక్షుడు కుసుమ చెన్నకేశవులు, సెక్రెటరీ మెరుగు విజయ్, మోడెం సురేష్, యువత యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హెమటాలజీ అనలైజర్ మిషన్ ప్రారంభం

**నేటిధాత్రీ మొగుళ్లపల్లి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆటో హెమటాలజీ అనలైజర్ మిషన్ ప్రారంభించిన డాక్టర్ జైపాల్ ఈరోజు మొగుళ్ల పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జైపాల్ గారి ఆధ్వర్యంలో సెల్ కౌంటర్ మిషన్ హెమటాలజీ అనలైజర్ మిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జైపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల చొరవతో మొగుళ్లపల్లి మండలానికి ఈ యొక్క మిషన్ రావడం అదృష్టంగా భావించి కలెక్టర్ జిల్లా వైద్య అధికారికి మొగుళ్లపల్లి ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జైపాల్ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ



సందర్భంగా డాక్టర్ జైపాల్ మాట్లాడుతూ ఈ యొక్క మిషన్ ద్వారా రక్త పరీక్షలో భాగంగా రక్త కణాల పరీక్షలు, తెల్ల రక్త కణాలు ,ప్లేట్లెట్ కౌంట్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం మొదలగు పరీక్షలు చేయబడును .కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జైపాల్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకట స్వామి,సూపర్వైజర్ దయామని, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, స్టాఫ్ నర్స్ మమత, భాగ్య, డిఈఓ జోష్న ,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నూతన కమిటీలు

**నేటి ధాత్రీ మొగుళ్ళపల్లి:** మండలంలోని గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు, మొగుళ్ల పల్లి,గ్రామంలో టీఆర్ఎస్ నూతన కమిటీలను స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య ఏకగ్రీవంగ ఎన్నిక చేశారు. నూతన కమిటీ సభ్యలకు ఎన్నిక పత్రాన్ని మండల అధ్యక్షుడు బలుగురి తిరుపతిరావు జెడ్పీటీసీ జోరిక సదయ్య అందజేశారు. ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ జోరిక సదయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బలుగురి తిరుపతి రావు. మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ పాల్గొన్నారు.మొగుళ్ళ పల్లిగ్రామ శాఖ టీ ఆర్ ఎస్ నూతన కమిటీ అధ్యక్షుడు ఏలేటి నరసింహారెడ్డి (ఆగ్రో) ఉపాధ్యక్షులు



ఎల్లండి చంద్రబోస్ చెక్క శ్రీధర్ కార్యదర్శి గుడిముల రమేష్ సంయుక్త కార్యదర్శి మొడె శ్రీధర్ కోశాధికారి మోడే శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కట్ల శ్రీనివాస్ కొడరి ఓదెలు చెక్క నరోత్తం వనం ఒడెలు లటికే వీరమల్లు బత్తిని స్వామి ప్రశాంత్ మొగుళ్ళ పల్లిఆర్ ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడు బత్తిని వెంకటేష్ ఉపాధ్యక్షుడు కొలే శివాజీ ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ సొసైటీ చైర్మన్ సం పల్లి నరసింహారావు మొగుళ్ళ పల్లిగ్రామ సర్పంచ్ మోటే ధర్మారావు ఎంపీటీసీ వనిత పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## హంతకుడిని వెంటనే ఉరి తీయండి

**ఘనపూర్ స్టేషన్, నేటిధాత్రి:** చిన్నారి పై జరిగిన అత్యాచార సంఘటన చాలా బాధాకరమని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నవీన్ రెడ్డి మాట్లాడుతూ సైదాబాద్ లో చిన్నారి చైత్ర పై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని,మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటన పైన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు స్పందించలేదు ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా కఠినమైన శిక్షలతో కూడిన చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ నడి రోడ్డు పైన ఉరితీయాలని కోరారు. ఈ సంఘటన పైన ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## కబీర్నగర్ వద్ద నాళపనుల పరిశీలన

**కూకట్పల్లి, నేటిధాత్రి:** మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బబ్బు గూడ కబీర్‌నగర్ వద్ద నాళ పనుల పరిశీలించారు. నాళాల అభివృద్ధిలో భాగంగా ఇటీవలే నిధులు కేటాయించి పనులు శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే అయితే ఈ పనులు జరుగుతున్న సమయంలో కొంతమంది భౌతిక దాడులు చేస్తూ ఉండడంతో ఆటంకం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు జరుగుతుంటే ఇటువంటి దుశ్చర్యలు కు పాల్పడితే సహించేది లేదని ఈ విషయంలో సొంత పార్టీ వారైనా సరే ఉరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు ప్రజలకు



మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడేది లేదని అన్నారు. స్థానికుల కోరిక మేరకు బబ్బు గూడలో ఉన్న పశువుల సంతను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు ఈ సంధ్భంగా ప్రజలు ఈ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కు, విద్యాలయం ,పోలీస్ స్టేషన్ కి పరిశీలించాలని కోరారు దీనికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజల కోరిక మేరకు తప్పకుండా పరి శీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ జిహెచ్ఎంసి అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవన్ని అధికారికంగా నిర్వహించాలి

**కొడకండ్ల, నేటిధాత్రి:** తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు సుంక రనేని కోటేశ్వర్ అన్నారు. బిజెపి కొడకండ్ల మండల శాఖ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్‌కు విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న 1948వ సంవత్సరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య వలన తెలంగాణ విమోచన జరిగిందని అదే సమయంలో మహారాష్ట్ర ,కర్ణాటక రాష్ట్రాలు కూడా విమోచనం జరిగాయని, ఆయా రాష్ట్రాలు విమోచన



దినాన్ని అధికారికంగా నిర్వహి స్తుంటే తెలంగాణ ఉద్యమ సమయంలో విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని పోరాటాలు చేసిన టిఆర్ఎస్ పార్టీ ,నేడు అధికారంలో ఉన్నా విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదో సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమరులైన వీరుల జీవిత చరిత్రను తెలుసుకోవడం కోసం మ్యూజియంలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎమ్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగరం చంద్రయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, జిల్లా నాయకులు బొబ్బిలి, ముంజల శ్రీనివాస్,మండల నాయకులు సట్టు శ్రీనివాస్,కోట బయన్న,బట్టు మహేష్, బండారు రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

భూపాలపల్లి నేటిధాత్రి: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 3,80,000/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రూపాయలు 75,01, 200/- కళ్యాణ లక్ష్మీ షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని భూపాలపల్లి ప్రజలకు వైద్య వృత్తిని అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ని కోరగా ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ మెడికల్ కాలేజీ మంజూరీ చేసినందుకు ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ముఖ్యమంత్రి అభివృధి, సంక్షేమం రెండింటిని ఒకే పద్ధతిలో ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. ఇప్పుడే దాదాపు 75 మందికి కళ్యాణ లక్ష్మీ 11 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయటం జరిగింది. చాలా మందికి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందిస్తున్నప్పటికీ ఇంకా కొంత మంది తమ స్వంత డబ్బులతో వైద్యం చేయించుకున్న వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూడా ఆర్థిక సహాయం చేయటం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా వృద్ధుల కోసం ఆసరా పెన్షన్లు, వికలాంగుల సంక్షేమం కోసం వికలాంగుల పెన్షన్లు,వితంతు పెన్షన్లు,బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తు జనరంజకమైన పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. విద్య పరంగా కార్పొరేట్ విద్యను ప్రతి పేదవారికి అందించాలనే ఉద్దేశ్యంతో అనేక రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయ, విద్య, వైద్య, సంక్షేమ రంగం అన్ని రంగాలలో ఒక మార్గదర్శకంగా భారతదేశం లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్రాన్ని చూసి కొన్ని విషయాలు నేర్చుకునే పద్దతులు మిషన్ భగీరథ,24 గంటల విద్యుత్ ఇంకా చాలా పద్ధతి ప్రకారం పరిపాలన అందిస్తుంటే ఈ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవటానికి విమర్శలు చేస్తున్నారు. బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ చేస్తున్న యాత్ర అర్థ రహితమైన యాత్ర అనాలోచిత మైన యాత్ర అని తెలిపారు. మొన్న కూడా ప్రెస్ మీట్ ద్వారా బండి సంజయ్ ని ప్రశ్నించటం జరిగింది. వారి నుంచి సమాధానం వస్తుందని ఆశించా కానీ సమాధానం లేకుండా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. అర్థరహితమైన మాటలు మాట్లాడుతున్నారు. నేను సూటిగా మరోసారి అడుగుతున్న విభజన చట్టంలో పెట్టిన ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయమంటే మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో ఎలాంటి హామీలు లేకుండా వేగవంతంగా కోచ్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయి. దానికి సమాధానం చెప్పండి బండి సంజయ్ అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో రైతులు అత్యధికంగా పసుపు పండిస్తే నేను స్టాంప్ పేపరు రాసి ఇస్తున్న నేను ఎంపీ గా గెలిచిన నెలలోపు పసుపు బోర్డ్



తెస్తానన్నారు, కానీ ఇంతవరకు తేలేదు. పక్క జిల్లా ములుగు జిల్లాలో గిరిజనులు ఎక్కువగా నివసిస్తారు అని గిరిజన యూనివర్సిటీ విభజన చట్టంలో ఉంటే యూనివర్సిటీ నిధులకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వమంటే నిర్లక్ష్యం, సమాధానం ఇవ్వడం లేదు. ఇలా ఏ అంశంలో కూడా ఒక పారదర్శకత లేదు అన్నారు. యాత్రలు వద్దు నిజంగా మీకు చిత్త శుద్ధి ఉంటే కేంద్ర మంత్రిపై పార్లమెంట్ సభ్యులు ఒత్తిడి తీసుకొచ్చి విభజన చట్టంలో ఉన్న హామీలు నెరవేర్చాలని అన్నారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ఎప్పుడైతే ముఖ్యమంత్రి దళిత బంధు కార్యక్రమము ఏర్పాటు చేస్తూ నిన్ననే పైలట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాలను ఎంపిక చేసి విధి విధానాలను ఖరారు చేస్తూ తెలంగాణ రాష్ట్రం అంతటా అమలు చేయబోతున్నామని చెపుతున్న సందర్భంలో మరి ఈ రోజు వారు దళితులకు అన్యాయం జరిగిందని అంటున్నారు. నేను ఈ రోజు వారిని సూటిగా అడుగుతున్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అయిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల లో ఇలాంటి పథకాలు అమలు చేసి మాట్లాడాలని అన్నారు. ముఖ్యమంత్రి చిత్త శుద్ధి తో, కమిట్మెంట్ తో దళిత బంధు అమలు చేస్తూ దళితులను ఆర్థికంగా, సామాజికంగా వాళ్ల స్వంత కాళ్ళ మీద నిలబడే కొరకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని విధి విధానాలను అమలు చేసే సందర్భంలో మీరు చేసే యాత్రలు అర్థ రహితమైన యాత్రలు తప్ప దాని వల్ల మీరు రాజకీయంగా ఉన్నారని అనిపించుకోవచ్చు,కానీ ప్రజల హృదయాలలో కెసిఆర్ గారి స్థానం సుస్థిరంగా ఉంటుందని అన్నారు. మరి ఈ రోజు తెలంగాణ రాష్ట్రం లో తీసుకున్న కార్యక్రమాలు చాలా మార్గదర్శకంగా ఉన్నాయి. రేపు దళిత బంధు కూడా అదే స్థాయిలో ఉంటుంది. మొన్ననే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళినప్పుడు రాహుల్ గాంధీ కూడా దళిత బంధు గురించి అడిగారని తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా తెలుసుకునే స్థాయికి దళిత బంధు వచ్చిందంటే ఈ పథకానికి ఉండే ప్రాముఖ్యత ఎలాంటిదో మనం అర్థం చేసుకోవచ్చు. మన భూపాలపల్లి లో మెడికల్ కాలేజీ రాబోయే 2023 లో పూర్తి అవుతుంది. ముఖ్యమంత్రి పర్యటనలో వారి మాటల ద్వారా మనకు మెడికల్ కాలేజీ విషయాని చెప్తారని తెలిపారు. మెడికల్ కళాశాల మంజూరీ చేసినందుకు మరొకసారి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్పర్సన్,ఎంపీపీ,వైస్ ఎంపీపీ, మున్సిపల్ చైర్పర్సన్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మరియు మండల టౌన్ పార్టీ యూత్ ప్రెసిడెంట్, కౌన్సిలర్స్, ఇతర మండలాల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ లు పిఏసిఎస్ చైర్మన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, మహిళ నాయకురాలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట, నేటిధాత్రి:** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో 9వ వార్డులో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిదులుగా 9వ వార్డు కౌన్సిలర్ రాయడి కీర్తి-దుశ్యత్ రెడ్డి హాజరైనారు. ముందుగా గణపతి దేవుడు వద్ద వార్డు ప్రజల అభివృద్ధి తో పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత గొడిశాల రవి, అనిల్,జర్నలిస్టు వేణు గౌడ్, హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పీ నీరు అందించాలి



**చెన్నారావు పేట -నేటిధాత్రి:** మండలంలోని బోడమాణి క్యంతండా గ్రామపంచా యతీలో ఎస్ఆర్ఎస్పి కెనాల్ ద్వారా దాదాపుగా 100 ఎకరాలు రైతుల పొలాలు చెలుకలు పారుకుంటూ ఎల్లయ్యగూడెం చెరువుకు నీరుపోయి చెరువు నింపడానికి ఒక ఓటి మంజూరు చేయాలని ఇరిగేషన్ ఏఈ శ్రుతికి విస్తరిస్తున్న సర్పంచ్ బోడ ఆనంద్ ఈ కార్యక్రమంలో చించవత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలకులు పట్టించుకోరా

**కాటారం నేటిదాత్రి:** కాటారం గ్రామంలో ఎక్కడి కక్కడ వర్షపు నీరు చేరుకుంది. అవి దోమలకు నిలయంగా మారుతున్నా యి. వీధిలైట్ల సక్రమంగా పని చేయడం లేదు. ప్రజల ఆరోగ్యం గాలికొదిలేసి గ్రామ పాలకులు చోద్యం చూస్తున్నారు. మురి కి కాలువల వ్యవస్థ కూడా సరి గా లేదు. దోమలు రాకుండా పొగను కూడా కొట్టడం లేదు. మురికి నీరు వల్ల దోమల వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడయ్యే అవకాశం ఉంది. తద్వారా ప్రజల ఆరోగ్యాలతో పాటు ఆర్థికంగా దెబ్బతినే అవకాశం ఉంది. కొన్ని వీధుల్లో వీధిలైట్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పాలకులు పట్టీపట్టనట్లు ఉండకుండా ఈ విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జిల్లా, బహుజన్ సమాజ్ పార్టీ కోశాధికారి బొడ్డు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.



## దళిత గిరిజన ఆత్మగౌరవ సభ విజయవంతం

**మహాదేవపూర్-నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దళిత గిరిజన ఆత్మగౌరవ సందేహాల సభపై అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు నేతకాని రాజబాబు ఒక ప్రకటనలో కోరారు. మహదేవపూర్ మండలంలోని సండ్రు పల్లి గ్రామంలో ఈరోజు ఉదయం 8 గంటల నుండి నిర్వహించబడే దళిత గిరిజన ఆత్మగౌరవ సన్నాహక అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మంతిని నియోజకవర్గ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ పిసిసి ఆర్గనైజర్ సెక్రటరీ బండ శంకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్ నియోజకవర్గ ఇన్చార్జి మంతెన సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ జెడ్పిటిసి సభ్యురాలు గుణాలు అరుణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాబు పాల్గొనడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనుబంధ సంఘాల కార్యకర్తలు నాయకులు పెద్ద మొత్తంలో హాజరై సండ్రు పల్లి దళిత



## గెల్లు శ్రీనివాస్ గెలుపు కోసం ప్రచారం

**చెన్నారావు పేట - నేటి ధాత్రి:** శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ అభ్యర్థి అయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుపు కొరకు రామకృష్ణాపురం గ్రామ ఇంచార్జ్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి మురహరి రవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో దళిత బంధు గురించి వివరణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సమ్మిరెడ్డి ఉపసర్పంచ్ రాంరెడ్డి మహిపాల్ రెడ్డి శ్రీనివాస్ రాజేష్ కొమురయ్య హరీష్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ముఖ్య నాయకులు వరంగల్ జిల్లా



➤ సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి

ఎంపీపిలా ఫోరం అధ్యక్షులు బాదావత్ విజేందర్ చెన్నారావు పేట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుండే మల్లయ్య సర్పంచ్ అనుముల కుమారస్వామి ఆర్ఎస్ఎస్ కన్వీనర్ మంద శంకర్ రాజు మహేందర్ మాదాసి కుమారస్వామి నరేందర్ రాజులపాటి ఐలయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**నేటిధాత్రి డెస్క్:** నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూ ప్రజల్లో ఉండే సీనియర్ జర్నలిస్ట్ శివరాం మిత్ర మండలి వ్యవస్థాపకుడు పరిటాల యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఐ న్యూస్ రిపోర్టర్. గుంటుపల్లి వంశీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి జర్నలిస్ట్ లు శివరాం మిత్రమండలి సభ్యులు, టిడిపినాయకులు కలిసి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు ఎప్పటికి జరుపుకోవాలని భగవంతుని ఆశీర్వాద ములు ఎల్లప్పుడూ మీకు ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో, శివరాం



మిత్ర మండలి సభ్యులు, జర్నలిస్టు లు భూమి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, కోట పాటి రమేష, అక్కినేని సుధాకర్, చదలవాడ రవి కిరణ్, హరి, విద్యాసాగర్ రెడ్డి, పావులూరి సుబ్బారావు,కళ్యాణ్, టిడిపి సత్తార్, సూర్య ఉదయం ఎడిటర్ భాష జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు నిర్వహన

**పర్వతగిరి, నేటి ధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు పర్వతగిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పరీక్ష నిర్వహించారు. విద్యార్థులందరికి కరోనా నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది హేమలత, కృష్ణ కుమారి, ఎస్ఎంసి



చైర్మన్ లూనావత్ రాజేందర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వరద నీటి వలన కలిగే వ్యాధుల నివారణా మార్గాలు

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కేరళ, 100 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా అత్యంత తీవ్రమైన వరదలను ఎదుర్కొంటూ ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నది. మృతుల సంఖ్య 350 పైమాటే. క్రమంగా వరదలతో దెబ్బతిన్న రాష్ట్రంలోని ప్రజలు చికెన్గున్యా, డెంగ్యూ వంటి వెక్టర్ బోర్న్ డిసీజుల బారిన పడే ప్రమాదాలు లేకపోలేదు. ఈ క్రమంలో ప్రజా ఆరోగ్య నిపుణులు, టైఫాయిడ్, కలరా, హెపటైటిస్ మరియు లెప్టోపిరోసిస్ వ్యాధుల వ్యాప్తి గురించి హెచ్చరిస్తున్నారు.కేరళ రాష్ట్రంలోని డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్(డీహెచ్ఎస్) ప్రకారం, ఇప్పటికే రాష్ట్రంలో 225కేసుల్లో లెప్టోస్పిరోసిస్, 846డెంగ్యూ జ్వరాలు, 518మలేరియా కేసులు, 34కేసుల చికెన్గున్యా, 191నుండి 945కేసుల్లో తీవ్రమైన అతిసారవ్యాధి(ఏ.డి.డి) ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చారు.వరదలు సంభవించిన ప్రాంతంలో కాలుష్యపూరిత నీటివలన సంభవించే వ్యాధుల గురించిన వివరాలు మీకోసం. 1.లెప్టోస్పిరోసిస్:లెప్టోస్పిరా బాక్టీరియా సంక్రమణ వలన ఏర్పడే వ్యాధి, లెప్టోస్పిరోసిస్. ఈ బాక్టీరియా జంతువుల నుండి మానవులకు మూత్రంద్వారా సంక్రమిస్తుంది. వరదల సమయంలో మట్టి/నీటిలోని బాక్టీరియా వలన వ్యాపిస్తుంది. ఈ లెప్టోస్పిరా మానవశరీరంలోని కళ్ళు, గాయాలు లేదా శ్లేష్మస్థరాల పొరలద్వారా ప్రవేశించవచ్చు. లెప్టోస్పిరోసిస్ లక్షణాలు:సంకేతాలు మరియు లక్షణాలు సాధారణంగా వ్యాధి సంక్రమణ తర్వాత 5-14 రోజుల తర్వాత కనిపిస్తాయి. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్(సి.డి.సి) ప్రకారం, ఒక వ్యక్తి వ్యాధికి గురికావడం మరియు వ్యాధి లక్షణాలకు మధ్య సమయం 2రోజుల నుండి 4వారాలవరకు ఉండవచ్చు.లక్షణాలు:\ రాష్ విరేచనాల్ను ఎరుపు కళ్ళు\ తీవ్రజ్వరం\ తలనొప్పి\ పొత్తికడుపు నొప్పి\ కామెర్లు\ వాంతుల్ను చలికండరాల నొప్పులు:వ్యాధి మరింత తీవ్రమైన సందర్భంలో, మూత్రపిండ వైఫల్యం, కాలేయ వైఫల్యం లేదా మెనింజైటిస్ సమస్యకు దారితీస్తుంది. ఈవ్యాధి కొన్నిరోజుల నుండి 3వారాలు లేదా అంతకన్నా ఎక్కువకాలం కూడా ఉండే అవకాశం ఉంది.లెప్టోస్పిరోసిస్ చికిత్స:డీప్సిసైక్లిన్ మరియు పెన్సిలిన్ వంటి యాంటీబయాటిక్స్ వాడకంతో లెప్టోస్పిరోసిస్ చికిత్స చేయవచ్చు. తీవ్రమైన లక్షణాల విషయంలో, యాంటీబయాటిక్స్ నేరుగా సిరల ద్వారా ఎక్కించవలసి ఉంటుంది. లెప్టోస్పిరోసిస్ నివారించడానికి చిట్కాలు:జంతువులకు స్నానాదికార్యాలు నిర్వహించిన తరువాత, లేదా వాటితో సమయం వెచ్చించిన తర్వాత, సబ్బు మరియు నీటితో చేతులు కడుక్కోవడం ముఖ్యం. పెస్ట్ కంట్రోల్స్:\ చనిపోయిన జరువులను కేవలం చేతులతో తాకడం రోగాలకు దారితీస్తుంది.\ అన్ని బహిరంగ శరీరగాయాలను శుభ్రంచేయడం మరియు వాటిని వాటర్-ప్రూఫ్-డ్రెస్సింగ్ క్లాత్ ఉపయోగించి కప్పండి.\ వరదలు పడిన తరువాత, ఆ నీటిలో ఈత కొట్టడం, ఆడడం వంటివి చేయకండి.\ వరదనీటితో సంబంధం ఉన్న ఏ పదార్థాన్ని కూడా తినడం మానుకోండి.\ మీ కుక్కలు లెప్టోస్పిరోసిస్ బాక్టీరియాకు వ్యతిరేకంగా వ్యాక్సిన్ చేయబడ్డాయని నిర్ధారించుకోండి. 2. హెపటైటిస్-ఎవరదలకు సంబంధించిన మురికినీరు తెలిసోతెలీయకో శరీరంలోకి చేరడం ద్వారా హెపటైటిస్-ఎ సంభవించడం జరుగుతుంది. హెపటైటిస్-ఎ అనేది హెపటైటిస్-ఎ వైరస్ వల్ల కలిగే తీవ్రమైన కాలేయవ్యాధి. ఇది బాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటినుండి వ్యాపిస్తుంది. హెపటైటిస్-ఎ లక్షణాలు:\ అలసట\ వికారం, వాంతుల్ను పొత్తికడుపు నొప్పి\ తేలికపాటి జ్వరం\ కీళ్లనొప్పి\ చిక్కటి మూత్రం\ కామెర్లు తీవ్రమైన దురద కేరళ వరదలు : వరద నీటి వలన కలిగే వ్యాధుల నివారణా మార్గాలు హెపటైటిస్-ఎ చికిత్స:హెపటైటిస్-ఎ చికిత్సకు ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీ లేదు, అయినప్పటికీ, క్రింది భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధులు సంక్రమించకుండా నిరోధించవచ్చు.\ ముడి/వండని ఆహార తినడం మానుకోండి.\ పీల్ చేసిన పళ్ళు మరియు కడిగిన కూరగాయలు తీసుకోవడం.\ కొద్దికాలంపాటు మినరల్ వాటర్ బాటిల్స్ పై ఆధారపడడం.\ తినడానికి ముందు పూర్తిగా చేతులను కడగడం. కేరళ వరదలు : వరద నీటి వలన కలిగే వ్యాధుల నివారణా మార్గాలు 3. కలరా:కలరా అనేది నిస్సారమైన మరియు ఉప్పునీటిలో నివసిస్తున్న బాక్టీరియా "విబ్రియో కలరా" వలన సంభవించే ఒక తీవ్రమైన అంటువ్యాధి. ఈ బ్యాక్టీరియా సంబంధితవ్యాధి, తీవ్రమైన అతిసారం మరియు నిర్జలీకరణానికి దారితీస్తుంది.కలరా లక్షణాలు:బాక్టీరియాకు గురైన 12గంటల నుండి 5రోజులు వ్యవధిలో లక్షణాలుకనిపిస్తాయి.వ్యాధి లక్షణాలు:\ వాంతుల్ను కాళ్ళతిమ్మిర్ని నీళ్ళవిరేచనాలతో కూడిన అతిసారం\ నిర్జలీకరణము కలరా చికిత్స:కలరా వలన శరీరం అధిక డీహైడ్రేషన్ గురవడం మూలంగా మరణానికి దారితీస్తుంది. కావున, ఓరల్-హైడ్రేషన్‌ాల్యూషన్(ఓఆర్ఎస్)తో కలరాకి చికిత్స చేయడం ఉత్తమం. సరైన సంరక్షణ మరియు చికిత్సతో మరణాల రేటు కొంతమేర తగ్గించవచ్చు.కలరా నివారణా చిట్కాలు:సి.డి.సి ప్రకారం, తీసుకోవలసిన ముందస్తు చర్యలు:\ ఒక శుభ్రమైన కంటైనరో నీటిని నిల్వ ఉంచుకుని సేవించండి.\ టాప్ వాటర్ వినియోగం అయితే, కాచి చల్లార్చిన నీటిని తాగండి.\ త్రాగడానికి, దంతదావనానికి, శుభ్రతా పరమైన చర్యలకు మరియు ఆహారం కొరకు మినరల్ వాటర్ వినియోగం మంచిది..\ సబ్బు మరియు స్వచ్ఛమైన నీటితో చేతులు కడగడం.\ మలవిసర్జనకు బాత్రూం వినియోగం తప్పనిసరి, ఆరుబయట కార్యాలు మరియు అశుద్ధమైన నీటి వినియోగం సరికాదు.\ బాగా ఉడికించిన ఆహారాన్ని మరియు మూతలు పెట్టిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. 4. టైఫాయిడ్:టైఫాయిడ్, సాల్మొనెల్లా-టైఫి బ్యాక్టీరియా వలన కలిగే తీవ్రమైన జ్వరం. ఇది కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం వలన కలుగుతుంది. ఈ బాక్టీరియా మురికినీటిలో/ఎండిన కాలుష్య ప్రదేశాలలో కొన్ని వారాలపాటు జీవించగలదు. టైఫాయిడ్ లక్షణాలు:టైఫాయిడ్ సంకేతాలు/లక్షణాలు బ్యాక్టీరియాకు గురైన తరువాత 6-30రోజుల మధ్య ప్రారంభమవుతాయి. ప్రధాన లక్షణాలు టైఫాయిడ్ జ్వరం, ఇది 104డిగ్రీల ఫారెన్హీట్ వరకు శరీర ఉష్ణోగ్రతలను పెంచుతుంది. దద్దుర్లు సహజం. ఇతర లక్షణాలు:\ బలహీనత\ మలబద్ధకం\ పొత్తికడుపు నొప్పి\ తలనొప్పి\ టైఫాయిడ్ చికిత్సకేవలం

సమర్థవంతమైన చికిత్సగా యాంటీబయాటిక్స్ వాడకం ఉంది. సాధారణంగా గర్భిణీ స్త్రీలు కాని వారికి సిప్రోఫ్లోక్ససిన్ మరియు సెఫ్టిక్సాన్ వినియోగిస్తారు.

టైఫాయిడ్ నివారణా చిట్కాలు:\ శుభ్రపరచని నీరుత్రాగటం, ముడిపండ్లు మరియు వండని కూరగాయలు తినడం మానుకోండి.\ ఆహారాలు సరిగా ఉడికించినట్లుగా లేదా వండినట్లుగా నిర్ధారించుకోండి.\ తరచుగా వెచ్చని/సబ్బునీటితో చేతులు కడగడం తప్పనిసరి.\ ఆరోగ్యనిపుణులు

, వైద్యుల ప్రకారం, టీకాలు వేయించుకోవడం, శుభ్రమైన అలవాట్లను పాటించడం ద్వారా కొంతమేర వీటినుండి బయటపడగలిగే అవకాశాలు ఉన్నాయని సూచిస్తున్నారు.



# ఈకూరలను తింటేచాలు కిడ్నీ సమస్యల నుండి బయటపడతారు !

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్):మనసరీరంలోని రక్తం నుండి వ్యర్థ పదార్థాలను తొలగించడానికి మరియు శరీరంలోని ద్రవ స్థాయిలను నియంత్రించడానికి మూత్రపిండాలు సమర్థవంతంగా పనిచేయవలసిన అవసరం ఎంతగానో ఉంది. అయితే ప్రస్తుతం మనదేశంలో అనేకమంది తమ వయస్సుతో సంబంధం లేకుండా కిడ్నీ సమస్యలతో సతమవుతున్నారు. మనం రోజు తీసునే ఆహారంలో ఈకూరలతో చేసిన పదార్థాలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుండి బయటపడవచ్చని లేటెస్ట్ అధ్యయనాలు తెలియచేతున్నాయి.ముఖ్య గా ఎరుపు రంగు క్యాప్సికంలో పొటాషియం తక్కువగా ఉన్నందున మూత్రపిండాలకు అనుకూలమైన కూరగాయగా చెప్పబడుతుంది. రక్తంలో పొటాషియం అధిక స్థాయిలో ఉంటే దానిని తొలగించడం మూత్రపిండాలకు కష్టతరమవుతుంది. ఇది దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధికి దారితీస్తుంది. ఎరుపు క్యాప్సికంలో విటమిన్ సి, ఏ మరియు బి6 వంటి శక్తివంతమైన యాంటిఆక్సిడెంట్లు మరియు ఫోలిక్ ఆమ్లం, పీచుపదార్థం వంటి ఇతర పోషకాలు ఉన్న నేపధ్యంలో కిడ్నీ ఆరోగ్యానికి ఈఎరుపు రంగు క్యాప్స్ కమ్ ఎంతగానో సహకరిస్తుంది.అదేవిధంగా క్యాబేజీలనను తీసుకుంటే మన కాలేయానికి మరియు మూత్రపిండాలకు చేటు చేసే పొటాషియం నుండి రక్షించుకోవచ్చు. వీటి తరువాత ప్రముఖ స్థానంలో పేర్కొనవలసింది వెల్లుల్లి. దీనిని ఆహార పదార్థాల తయారీలో బాగా ఉపయోగిస్తే మూత్రపిండాల సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందింపచేస్తుంది. ఇక కాలీఫ్లవర్ కూడ మూత్రపిండాల ఆరోగ్యానికి అనుకూలంగా వుండే అద్భుతమైన కూరగాయ. ఈ కాలీఫ్లవర్ వల్ల మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడటాన్ని నిరోధించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది మూత్రపిండాల్లో కణచర్యను ప్రోత్సహించడంలో కూడా సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యానికి బాగా సహకరించే మరొక క్రూసిఫెరస్ కూరగాయ. ఇది తక్కువ పొటాషియం ఉన్న ఆహార పదార్థంగా పరిగణించబడుతున్న నేపధ్యంలో నేషనల్ కిడ్నీ ఫౌండేషన్ ఈ కూరను బాగా వాడమని సలహాలు ఇస్తున్నారు. ఇలా పలురకాలైన ఈకూరలను బాగా తింటే చాల వరకు కిడ్నీ సమస్యలనుండి బయట పడవచ్చు..



# పిల్లల సాయంకాలం ఆకలి కోసం ఆరోగ్యమైన స్నాక్స్ - బేబీ కార్న్ ఫింగర్స్



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): బేబీ కార్న్ అనేదాన్ని మొక్కజొన్న గింజలు వేసిన వెంటనే వచ్చే మొలకలు మొదట్లోనే పెద్దది అవకుండా తీసేయాలి. ఇది సాధారణంగా మొత్తం - కంకి చేర్చబడుతుంది - పరిపక్వ మొక్కజొన్న విరుద్ధంగా, దీని కంకి మనం తినడానికి చాలా కఠినంగా ఉంటుంది. దీనిని పచ్చిగా మరియు ఉడకబెట్టి రెండు విధాలా తింటారు. బేబీకార్న్ సాధారణంగా వేపుడు వంటి వంటలలో వాడుతుంటారు. మొక్కజొన్న అనేది కార్బ్ కారణంగా స్టార్చ్(పిండి) మొక్కగా భావించబడుతుంది, అయితే చిన్న మొక్కజొన్న(బేబీకార్న్) పోషక మెరుగులలో పోల్చదగినది. అంతేకాక, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడానికి ముఖ్యమైన పోషకాలు కలిగి ఉంటుంది. బేబీకార్న్ పోషక - సంపన్నమైనది మరియు మీ రోజువారీ తిండిల్వా కప్ ఇది తీసుకోవడం వలన 4 శాతం విటమిన్ ఎ మరియు ఇనుము కలుస్తుంది, మరియు 2 శాతం విటమిన్ సి కలుస్తుంది. బేబీ కార్న్ తరచూ తింటుంటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బేబీ కార్న్ లో ఫైబర్ (పీచు పదార్థం) పుష్కలంగా ఉంటుంది.బేబీ కార్న్ లో కెరోటినాయిడ్స్ అనబడే పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి దృష్టి సంబంధ సమస్యలను దూరం చేస్తాయి. చూపు బాగా పెరుగుతుంది.ఫోలేట్ అనే పోషక పదార్థం బేబీ కార్న్ లో పుష్కలంగా ఉండడం వలన పిల్లల ఎదుగుదలకి ఉపయోగపడుతుంది.ఒక్కసారి మీరు బేబీ కార్న్ ఫింగర్స్ సాయంత్రం స్నాక్ సమయంలో తయారు చేశారు అంటే అది మీ పిల్లలకు చాలా ఇష్టమైన వంటకం అయిపోతుంది మరియు దీనిని మీరు ఇంట్లో దొరికే పదార్థాలతో తయారు చేయవచ్చు.కావలసినవి పదార్థాలు:బేబీ కార్న్ - 8-10 కేర్నల్స్శనగ / బెంగాల్ శనగపిండి -ౘ కప్బియ్యం పిండి - 2 టేబుల్ స్పూన్లుకార్న్ పిండి - 2 %ఖఎశ్రీవంజూశీశీఅం%పసుపు పొడి -చిటికెడుమిరప పొడి-ౘా %ఖంజూశీశీఅ%ఉప్పు - 1 టీస్పూన్అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ (ఆప్షనల్)వామ మరియు జీరా ప్రతిది -ౘా టీస్పూన్ (ఆప్షనల్)తయారు చేసే విధానముఒక గిన్నెలో అన్ని పదార్థాలను తీసుకొని నీటితో కలపండి.స్థిరత్వం మందపాటి దోస పిండిక దగ్గరగా ఉండాలి.పిండి మిశ్రమం లో బేబీకార్న్ ని ముంచి 2-3 నిమిషాలు పక్కన ఉంచండి.ఇంకొక పక్కన కడాయి లో నూనె పోసి కాగనివ్వండి, పక్కనే టిష్యూస్ తో ఒకప్లేట్ పెట్టుకొని బేబీకార్న్ వేగించాకా అందులో వేసుకోండి.బేబీకార్న్ ని డీప్ ఫ్రై చేయాలి. ఒకేసారి 3 లేదా 4 మాత్రమే వేయించాలి ఎందుకంటే ఎక్కువ ఒకేసారి వేస్తే మాడిపోతాయి.ఇంట్లో తయారు చేసిన కెచప్ తో తినండి.చిట్కాలుజిబేబీకార్న్ పెద్దవి అయితే, వాటిని అడ్డంగా 2 ముక్కలుగా కట్ చేయాలి.మీరు మీ రుచి ప్రకారం వామ మరియు జీరా ని చేర్చుకోవచ్చు లేదాాటిని వదిలేయచ్చు వాడకుండా.ఎక్కువ మొక్కజొన్న పిండి కలపడం వలన కరకరలాడుతాయి.బేబీకార్న్ త్వరగా వేగిపోతాయి, కాబట్టి మాడకుండా చూసుకోవాలి.

# మునక్కాడ కూటు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్):కావలసిన పదార్థాలుమునక్కాయలు: ఏడు లేక ఎనిమిది(కావలసిన సైజులో ముక్కలు చేసుకోవాలి), కందిపప్పు: పావు కప్పు(ఉడికించుకుని మెత్తగా చేసి పెట్టుకోవాలి), ఎండుమిరపకాయలు: ఐదు లేక ఆరు, మిరియాలు: రెండు టేబుల్ స్పూన్లు, మినపప్పు: రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిశనగపప్పు: టేబుల్ స్పూను, కొబ్బరిపొడి: మూడు లేక నాలుగు స్పూన్లు, సాంబారు పొడి: రెండు స్పూన్లు, ఇంగువ: చిటికెడు, పసుపు: చిటికెడు, ఉప్పు: రుచికి సరిపడ, నూనె: తగినత, కరివేపాకు: కొన్ని ఆకులు, బియ్యంపిండి: టేబుల్ స్పూన్లు.

తయారీ విధానం

మునక్కాయలను సమానంగా కట్ చేసుకుని వేడినీటిలో కొద్దిగా ఉప్పు, సాంబారు పొడి వేసి బాగా ఉడికించుకోవాలి. ముక్కలు ఉడికిన తరువాత నీటిని వంపకుండా పక్కన పెట్టుకోవాలి. బాండీలో కొద్దినూనె వేసి కాగిన తరువాత ఎండుమిరపకాయలు, మినపప్పు, శనగపప్పు, ఇంగువ వేసి బాగా వేయించుకోవాలి. చివరగా దీనికి కొబ్బరి పొడి జత చేసి చల్లారిన తరువాత ముద్దగానూరుకోవాలి. ఇప్పుడు బాండీలో తగినత నూనె పోసి కాగిన తరువాత రుబ్బిపెట్టుకున్న ముద్ద, మునక్కాయలు, రెడీగా పెట్టుకున్న కందిపప్పు, ఉప్పు వేసి ఉడికించిన నీటిని పోసి బాగా ఉడికించుకోవాలి.

# నెల్లూరు బ్రింజాల్(వంకాయ) ఫ్రై



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుగుండ్రని వంకాయలు అరకిలో(రెండు ముక్కలుగా చేసుకోవాలి), ఎండుకొబ్బరి పొడి: కప్పు, ఉల్లిపాయ:ఒకటి(కావలసిన సైజులో ముక్కలుగా చేసుకోవాలి), వెల్లుల్లి :పావుకప్పు, జీలకర్ర: రెండు స్పూన్లు, ఆవాలు: టేబుల్‌స్పూను, పసుపు: చిటికెడు, కారం:రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు: రుచికి సరిపడ, నూనె: తగినంత, కరివేపాకు: కొద్దిగా.తయారీ విధానంముందుగా ఉల్లిపాయముక్కలు, కొబ్బరిపొడి, వెల్లుల్లి రెమ్మలు, జీలకర్ర అన్నీ వేసి మసాలా రుబ్బి పెట్టుకోవాలి. ఇప్పుడు బాండీలో నూనె వేసి కాగిన తరువాత ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించుకోవాలి. ఇప్పుడు వంకాయ ముక్కలు వేసుకుని వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. మిగిలిన నూనెలో మసాలా ముద్ద వేసి నూనె పైకి తేలేంత వరకూ వేగనిచ్చి దీనికి వంకాయ ముక్కలు, ఉప్పు, కారం జతచేసి సన్నని మంట మీద ఓ ఐదు నిమిషాలు ఉడికించుకోవాలి. ఇది అన్నం లేదా చపాతీల్లోకి బాగుంటుంది.



# మధుమేహమా? అయితే గ్లాసుడు పాలు తాగండి!



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్) మధుమేహం ఈ రోజుల్లో సాధారణమైన వ్యాధి. సరైన ఆహార నియమాలు, ఆరోగ్యంపై శ్రద్ధ వహించకపోతే.. మధుమేహం మరింత ఇబ్బంది పెట్టవచ్చు. మధుమేహానికి ఒబేసిటీ ప్రధాన కారణం. మధుమేహంతో బాధపడే వాళ్లు రక్తంలో చక్కెర శాతం తగ్గించేందుకు డైట్ పాటిస్తున్నట్లయితే.. ఆహారంతో పాటే గ్లాసుడు పాలు కూడా తీసుకుంటే మంచిదట. యూనివర్శిటీ ఆఫ్ టొరంటో సహకారంతో యూనివర్శిటీ ఆఫ్ గుల్ఫ్‌లోని హ్యూమన్ న్యూట్రాస్యూటికల్ రీసెర్చ్ యూనిట్‌కు చెందిన హెచ్.డగ్లస్ గోఫ్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం ఈ విషయాన్ని వెల్లడించింది.అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) సమయంలో అధిక ప్రోటీన్లు కలిగిన పాలు.. బ్లడ్ లో గ్లూకోజ్ స్థాయిలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. తృణధాన్యాలను బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకున్న తర్వాత నీటికి బదులు పాలు తాగినట్లయితే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతున్నట్లు కనుగొన్నారు. ఈ పరిశోధనలపై హెచ్.డగ్లస్ గోఫ్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలో జీవక్రియ వ్యాధులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా టైప్-2 మధుమేహం, ఊబకాయం వంటివి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ ప్రయోగంలో బ్రేక్‌ఫాస్ట్ తర్వాతే కాకుండా లాంచ్ తర్వాత పాలు తాగినా మంచి ఫలితం ఉంటుంది' అని తెలిపారు. మరి, మీరు కూడా ఓసారి ప్రయత్నించి.. బ్లడ్ గ్లూకోజ్ లెవల్స్‌ను ఓసారి చెక్ చేసుకోండి.

# పనీర్ టిక్కా మసాలా



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసిన పదార్థాలుపనీర్ 75 గ్రాములు, టమోటాలు: వంద గ్రాములు(ముక్కలుగా చేసుకోవాలి), వెన్న: 25 గ్రాములు, క్రీమ్: వందగ్రాములు, పెరుగు: 25 గ్రాములు, కారం: రెండు లేదా మూడు స్పూన్లు, జీలకర్ర పొడి: టేబుల్ స్పూను, గరం మసాలా పొడి: టేబుల్ స్పూను, కసూరి మెంతి: టేబుల్ స్పూను, ధనియాల పొడి: టేబుల్ స్పూను, పసుపు: చిటికెడు, జీడిపప్పు: 25 గ్రాములు, కోవా: 25 గ్రాములు, పచ్చిమిరపకాయలు: 200 గ్రాములు, కొత్తిమీర: కొద్దిగా, నిమ్మరసం: రెండు స్పూన్లు, ఉప్పు: రుచికి సరిపడ.మసాలా కోసం: గట్టిపెరుగు: కప్పు, జీడిపప్పు: ముద్ద: మూడు లేక నాలుగు స్పూన్లు, కారంపొడి: టేబుల్‌స్పూను, గరంమసాలా పొడి: టేబుల్ స్పూను, నిమ్మరసం: టేబుల్‌స్పూను, ఉప్పు: రుచికి సరిపడతయారీ విధానంముందుగా పచ్చిమిరపకాయలకు మధ్యలో గాట్లు పెట్టి నూనెలో బాగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. మసాలాపదార్థాలన్నీ ఓ గిన్నెలో వేసుకుని బాగా కలిపి పెట్టుకోవాలి. సగం మసాలను పనీర్ ముక్కలకు పట్టించి గ్రిల్‌లో కొద్ది సేపు ఉంచి తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాండీ లేదా కడాయిలో నూనె పోసి కాగిన తరువాత టమోటా ముక్కలు, కారంపొడి, జీలకర్ర పొడి, కసూర్ మెంతి, గరంమసాలా పొడి వేసి బాగా ఉడికించుకోవాలి. ఇప్పుడు మిగిలిన మసాలా ముద్దను టమోటాలకు జత చేసి నూనె పైకి తేలేంతవరకూ ఉడికించాలిక్రీమ్‌ను నెమ్మదిగా జతచేస్తూ బాగా కలుపుకోవాలి. అన్నీ బాగా ఉడికిన తరువాత పనీర్ ముక్కలను వేసి మరికొద్దిసేపు ఉడికించాలి. ఇప్పుడు కోవా కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, వేయించిపెట్టుకున్న పచ్చిమిరపకాయలు, కొత్తిమీర వేసి దింపుకోవాలి.

# గ్రీన్ చట్నీ ఎలా చేయాలో తెలుసా?

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎన్): కావలసిన పదార్థాలు:కొత్తిమీర - 2 కప్పులుపచ్చిమిర్చి - 2అల్లం - చిన్న ముక్కనిమ్మరసం -

1 స్పూన్జీలకర్ర పొడి - 1 స్పూన్ఉప్పు - తగినంతతయారీ విధానం:ముందుగా కొత్తిమీర ఆకులను శుభ్రంగా కడుక్కోవాలి. ఆ తరువాత సన్నగా కట్ చేసుకోవాలి.

ఇప్పుడు మిక్సీ జార్‌లో కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి, అల్లం ముక్క, నిమ్మరసం, ఉప్పు, జీలకర్ర పొడి వేసుకుని బాగా మెత్తగా రుబ్బకోవాలి. అంతే గ్రీన్ చట్నీ రెడీ.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

నేటిధాత్రి

# సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాల్సిందే

**కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి :** జమ్మికుంట పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో మంగళవారం భాజపా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసింద్రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రపంచంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోలేని ఏకైక జాతి తెలంగాణ జాతి అన్నారు. మన స్వాతంత్ర్య దినమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోని ఏకైక ప్రాంతం మనదేనని గతంలో నేను అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా మాట్లాడాను అని తెలిపారు. ఆనాడు ఈ విషయంలో కేసీఆర్ కూడా గళమెత్తి.. ఇప్పుడు ఎందుకు నోరుమూసుకున్నాడో తెలంగాణ జాతి ఆలోచించాలన్నారు. పదవుల కోసం పెదవుల మూసే దద్దమ్మల్లారా అని ఆనాడు కేసీఆర్ మాట్లాడారు. కానీ ఇప్పుడు ఏం ఆశించి, ఎవరికి భయపడి.. మన స్వాతంత్ర్య దినం జరపడం లేదు. ఎవరికి భయపడి ఇది జరపడం లేదు అని విమర్శించారు. ఆనాడు నైజాం నుంచి విముక్తి సాధించిన హైదరాబాద్ లో భాగాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటకలో విలీనమైన ప్రాంతాల్లో స్వతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్నాయన్నారు. మనం మాత్రం జరపుకోకపోవడం అవమానకరం, బాధాకరం అన్నారు. మనకు విముక్తి కల్పించిన ఆ రోజును మనం గుర్తు చేసుకోవాల్సిందే అన్నారు. ప్రభుత్వం జరపకపోయినా టీఆర్ఎస్ కూడా పార్టీ కార్యాలయాల్లో జెండాలు ఎగురవేసేది. తెలంగాణ భవన్ మీద నాయిని నరసింహారెడ్డి జెండా ఎగురవేసేవారు. ఇప్పుడు బీజేపీ పార్టీ తరపున మనం కూడా వాడవాడనా సెప్టెంబరు 17న విముక్తి వేడుకలు నిర్వహించాలన్నారు. మత్సరిచ్చి, మాయ చేసే సంస్కృతి మనది కాదు.. కేవలం బరిగీసి కొట్లాడే సంస్కృతి మనదన్నారు. మాకు స్ఫూర్తి ప్రధాతలు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలు. దేశానికి చైతన్యాన్ని అందించిన గడ్డ తెలంగాణ అని చెప్పారు. వందేమాతర, గ్రంథాలయ ఉద్యమాలు కావచ్చు, సాయుధ పోరాటాలు కావచ్చు ఏ పార్టీ ఆధ్వర్యంలో జరిగినా అణచివేతకు, దోపిడికి, అన్యాయాల కు వ్యతిరేకంగా జరిగినవే. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో రాజ్యం అనేక అకృత్యాలకు పాల్పడిందన్నారు. అందరి మీద రాజ్యం అప్పుడు దుర్మార్గాలకు పాల్పడి, ఎందరినో చంపింది, మరెందరినో జైళ్లపాలు చేసింది. మొత్తం తెలంగాణ చరిత్ర పరిశీలిస్తే పోరాడేవాడికి, దుర్మార్గాలను ఎదిరించిన వాళ్లకే ఈ ప్రాంతం అండగా ఉందన్నారు. ఇప్పటికీ తెలంగాణ సమాజం ఈ తత్వాన్ని వదిలిపెట్టలేదు. ఏ రూపంలో ఉన్నా ఇక్కడ అమరత్వం, చైతన్యం దాగి ఉందన్నారు.ఇప్పుడు రాజ్యం మళ్లీ ప్రజలను భయపెట్టి, అణచివేసే ప్రయత్నం చేస్తోంది.అనేక రకాలుగా ప్రలోభపెడుతోందని దుయ్యబట్టారు. ఇలాంటి వాటి మధ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెనుగులాడుతున్నారు.ఈ విషయాలన్నీ ప్రజలు సైలెంట్ గా గమనిస్తున్నా రు.ప్రతీకారం తీర్చుకునేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. హుజూరాబాద్



▸▸ఎవరికి భయపడి కేసీఆర్ అధికారికంగా నిర్వహిస్తలేడో తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది

▸▸మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్

ఎన్నికల్లో అలాంటి ప్రతికారం తీర్చుకుంటారన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఎవరూ చెప్పకపోయినా కులమతాలకు అతీతంగా అందరూ భాగస్వాములయ్యారన్నారు. ఒక్క పార్టీ మాత్రమే ఉద్యమం చేస్తే ఇంత మంది కదిలేవారా? అది సకల జనుల ఉద్యమం, సకల పార్టీల ఉద్యమం. త్యాగమంటే చావుమాత్రమే కాదు ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటంలో పాల్గొనేవారికి అండగా ఉన్న ప్రజలు కూడా త్యాగధనులే అన్నారు. కేంద్రం రాష్ట్రం ఇవ్వకుండా ఉండలేని పరిస్థితికి వచ్చిందంటే ప్రజల చైతన్యమే కారణం అన్నారు. గత చరిత్ర నుంచి గుణపాఠాలు తెలుసుకోనివారు, అవగాహన చేసుకోనివారే ఇలాంటి దురాగతాలకు పాల్పడుతారన్నారు. ఈ దౌర్జన్యాలు, దురాగతాలు, దుర్మార్గాలు ఇక్కడ చెల్లవని హుజూరాబాద్ ప్రజలు చాటిచెప్పబోతున్నారన్నారు. మీ అక్రమాలు తెలంగాణలో చెల్లవు. చరిత్ర హీనులు, చరిత్ర వీరులు ఇద్దరినీ గుర్తు పెట్టుకుంటారాన్నరు. హిట్లర్ చరిత్ర హీనుడు అయితే మన శ్రీకాంతాచారి చరిత్ర వీరుడన్నారు. హుజూరాబాద్ నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎవరు నోరు విప్పడం లేదు. ఎందుకు అంటే మాట్లాడిన మనుషులను బెదిరిస్తున్నారు. వీళ్ళంతా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత గళం విప్పుతారని చెప్పారు. టిఆర్ఎస్ వాళ్ళు కులాన్ని రెచ్చగొడుతున్నారు.. ఎన్ని చేసినా 2006 ఎన్నిక అనుభవం పునరావృతం కాబోతుందని జోస్యం చెప్పారు. కరీంనగర్ లో ఎన్ని కుల సంఘాలకు భూములు ఇచ్చారు. ఎంత ఖర్చు పెట్టారు అయినా కర్రూ కాల్చి వాత పెట్టారన్నారు. 303 ఎంపిలున్న, 18 రాష్ట్రాలలో పరిపాలన చేస్తున్న బిజెపి మీద ఇంత ధౌర్జన్యం చేస్తున్నారు.దీనికి ఖచ్చితంగా మూల్యం చెల్లించుకొక తప్పదన్నారు.ఇక్కడ అక్రమాలు చేస్తున్న చరిత్రలో వీరు ఎవరు తప్పించుకోలేరన్నా రు. ప్రజల చేత శిక్ష తప్పదు.అర్జునుడు బాణం ఎత్తినప్పుడు కన్ను కనిపించినట్లు బూత్ ఓటర్ మాత్రమే మీకు కనిపించాలని తెలిపారు. అహంకారానికి కారణం అయిన పదవిని దింపడమే నిజమైన ప్రతీకారం. అందుకు హుజూరాబాద్ నాంది కాబోతుందనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, గంద్ర నలిని, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు నాయకులు ఆకుల రాజేందర్, పుల్లూరి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం పనులు ఈ నెల 30 నాటికి పూర్తి చేయాలి

**నేటిదాత్రి కాటారం:** పెద్ది ఆంజనేయులు మండల పరిషత్ అభివృధి అధికారి, మండలము లోని శంకరంపల్లి గ్రామ పరిధిలో నిర్మాణము జరుగుచున్న స్మశాన వాటిక దగ్గరకు వెళ్లే రోడ్డు మార్గం బురద మయంగా ఉండటం తో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా స్మశాన వాటికకు చేరుకొని పనులను పర్యవేక్షించరు ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు మండలములోని ప్రతి గ్రామ పంచాయతీ నందు నిర్మాణము జరుగుచున్న వైకుంఠ ధామం పనులు ఈ నెల 30 నాటికి పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావలని తెలిపా రు శంకరంపల్లి ప్రాథమిక పాఠశాల నందు మిడ్ డే మిల్స్ విద్యార్థులకు పెట్టే విధానమును పరిశీలించినారు. అలాగే అంగన్ వాడి సెంటర్ ను పరిశీలించి హాజరు రిజిష్టర్ , స్టాక్ రిజిష్టర్ మరియు సామాగ్రి పంపిణీ చేయు రిజిష్టర్ తప్పకుండా అంగన్



వాడి సెంటర్ నందు ఉంచాలి అని చెప్పారు. అనంతరం రెగూల గూడెం గ్రామ పంచాయతీ గ్రామ సభ నందు పాల్గొని వారి సమస్యలను తెలుసుకున్నారు అలాగే దేవరంపల్లి జెడ్పిహెచ్ఏస్ స్కూల్ నందు సందర్శించి హాజరు రిజిష్టర్ ను తనకీ చేశారు జెడ్పిహెచ్ఏస్ స్కూల్ హెడ్ మాస్టర్ మా యొక్క పాఠశాల కు కిచెన్ షెడ్డు లేదు అని తెలుపగా యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా మంజూరు అయింది అని వెంటనే విద్యాకమిటీ ద్వారా నిర్మించ వలసినదిగా చెప్పడం జరిగింది. రేగులగూడెం గ్రామ పరిధిలో నిర్మాణం జరుగుచున్న వైకుంఠ దామము పనులను పర్యవేక్షించినారు.ఇట్టి కార్యక్రమములో ఏ. ఈ పి.అర్(ఎఫ్ఎసి) అశోక్ కుమార్, యం.పి.టి.సి శ్రీమతి బి రాజమణి, జి. రాజేంద్ర ప్రసాద్ ఇంచార్జ్, రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**శాయంపేట, నేటిధాత్రి:** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తహసిల్దార్ కు మెమోరాండం సమర్పించిన బిజెపి నాయకులు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శాయంపేట బిజెపి మండల శాఖ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తూ, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని శాయంపేట తహసిల్దార్ హరికృష్ణకు బిజెపి నాయకులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా గడ్డం రమేష్ మాట్లాడుతూ భారతదేశానికి 15 ఆగష్టు 1947 లో స్వతంత్రం వస్తే, నిజాం నిరంకుశ పాలన కొనసాగిన హైదరాబాద్ స్టేట్ సంస్థానానికి





అప్పటి భారత హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చర్యలతో 17 సెప్టెంబర్ 1948 విమోచనం కలిగిందన్నారు. హైదరాబాద్ సంస్థానంలోని కొన్ని జిల్లాలు కర్ణాటక మహారాష్ట్రలలో కలవగా అక్కడి ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని. అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ అధికారికంగా జరపాలన్న మాటను మార్చారని విమర్శించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపెల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు మామిడి సుదర్శన్, రవి, నవీన్, రాకేష్ రెడ్డి, శేఖర్, రాజు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

**మలహర్ నేటిదాత్రి:** భారతీయజనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సెప్టెంబరు 17 ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మల్కా మోహన్ రావు గారి ఆధ్వర్యంలో తాహసిల్దార్ గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరుచున్నాము. భారతదేశానికి 15 ఆగస్టు 1947 రోజున స్వాతంత్రం వస్తే మన తెలంగాణకు 17 సెప్టెంబర్ 1948 రోజున విమోచన కలిగినది. నిజాం సర్కార్ పరిపాలిస్తున్న హైదరాబాద్ సంస్థానంలో కొన్ని జిల్లాలు కర్ణాటకలో, మహారాష్ట్రలో మరికొన్ని రాష్ట్రలలో ఈరోజును అధికారికంగా జరుపుతున్నారు తెలంగాణలో ఈ రోజును నిర్వహించడం.లేదు రాష్ట్రం ఏర్పడక ముందు అధికారికంగా జరుపుతామని గౌ. ముఖ్యమంత్రి కేసిఆర్ గారు మాటిచ్చి, మాటతప్పారని, నిజాం పాలన అంతం చేసిన అప్పటి కేంద్ర హెూమ్ శాఖ మంత్రి సర్దార్



వల్లభాయ్ పటేల్గారు తెలంగాణ ను రాక్షస పాలన నుండి విమోచన కలిగించారని కావున సెప్టెంబర్ 17 ను వెంటనే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి గిట్ల శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు అజ్మీర నవీన్ నాయక్ మండల ఉపాధ్యక్షులు రాగం సతీష్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పేరాల రాజేశ్వర్ రావు అంగజాల సంజీవ్ తుండ్ల రాజయ్య గాదనవేని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఉచిత శానిటైజేషన్





**మిర్యాలగూడ, నేటిధాత్రి:** నీతి అయోగ్, సీఎస్ఐఆర్, సెంట్రల్ హెల్త్ మినిస్ట్రీ పథకం ద్వారా నిర్వహిస్తున్న ఇంటింటికి ఉచిత శానిటైజేషన్ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ కోవిడ్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. కరోనా మహమ్మారి కట్టడి చర్యల్లో భాగంగా ప్రతీ ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. అంతేకాకుండా, ప్రతీ ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరకోటి రెడ్డి, జడ్పీటీసీ అంగోతు హాతీరాం నాయక్, సర్పంచ్లు బాల్రెడ్డి అశోక్ రెడ్డి, సచిన్, ప్రోగ్రాం ఉమ్మడి నల్లగొండ జిల్లా కో–ఆర్డినేటర్ నేమాద్రి రవి, మిర్యాలగూడ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ రేవూరి నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, తదితతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్

**జగిత్యాల, నేటిధాత్రి:** పట్టణములో అభివృద్ధి పనులను, హరిత హారం పనులను మరియు పారిశుధ్య పనులను పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి కమిషనర్ శంకులపల్లి, హనుమాన్ వాడ లో మురికి కాలువల నిర్మాణ పనులను పర్యవేక్షించి పనుల నాణ్యత లోపం లేకుండా పర్యవేక్షిస్తూ చేపట్టుటకు అకారులను ఆదేశించినారు.ర హదారుల పై నీరు నిలిచిన ప్రదేశమ ులలో వెంటనే నీరు తిలగించి లెవలింగ్ చేయించినారు. నీరు నిలిచిన ప్రదేశములలో వెంటనే నీరు తొలగించుటకు, అంటి లార్వా స్ప్రే చేయుటకు పారిశుధ్య సిబ్బంకి ఆదేశించినారు .బృహత్ పట్టణ ప్రకృతి వనమును



సందర్శించి పనులు వేగవంతం చేయుటకు అకారులను అదేశించినారు.తదుపరి కార్యలయము యందు పందుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టణములో విచ్చల విడిగా పందులను విడిచిపెట్టరాదని ప్రత్యేక స్థలములో మాత్రమే వాటిని పెంచుకోవాలని బహిరంగ ప్రదేశములలో విడిచిపెడితే చర్యలు తీసుకుంటమని తెలిపారు .వీరి వెంట ఏ.ఈ ఆయుబ్ ఖాన్, శరన్ తేజ, సానిటరీ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి, అశోక్ మరియు జవాన్లు పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## కార్పొరేటర్ని సన్మానించిన మహిళా మండలి సభ్యులు

**కరిమాబాద్, నేటిధాత్రి:** నేటి రోజుల్లో స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి మద్దతుగా ఉండి సమాజ సేవ చేసినచో అట్టి సంస్థలకు ప్రభుత్వం గుర్తిస్తుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు రంగశా యిపేట లోని భద్రకాళి మహిళ సంక్షేమ మండలి వారు ఇటీవల 40వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన మరుపల్ల రవి భాగ్యలక్ష్మి శాలువాతో సత్కరించిన ఈ సందర్భంగాపై విధంగా అన్నారు అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవడానికి సంక్షేమ మండలి అవగాహన కల్పించాలని ప్రభుత్వ పథకాలు వివరాలు ప్రజలకు





చేరవేయాలని ఇటువంటి సంస్థల కు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సన్మానించిన వారిలో భద్రకాళి మహిళ సంక్షేమ మండలి అధ్యక్షులు పోతు రమాదేవి ఉపాధ్యక్షులు కావాటి రమాదేవి కార్యదర్శి గజ్జి రమాదేవి సహాయ కార్యదర్శి చిట్ల రమ్య కోశాధికారి చిట్ల సంధ్యారాణి సభ్యులు తిరువరి గీత పోతు ధనలక్ష్మి మిట్టపెల్లి రమదేవిలు ఉన్నారు.

## సంగ్రామ పాదయాత్ర



**రాజన్న సిరిసిల్ల నేటిదాత్రి:** ఇల్లంతకుంట మండలం భారతీయ జనతా పార్టీ మండల నాయకులు మెదక్ జిల్లా ప్రజా సంగ్రామ యాత్ర తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ వెంట పాద యాత్రలో నడుస్తున్న మండల నాయకులు,బెంద్రం తిరుపతి రెడ్డి మండల బీజేపీ అధ్యక్షులు దండవేణి రజినీకాంత్, బోయిని రంజిత్,,నాగసముద్రాల సంతోష్, బత్తిని స్వామి, బొల్లారంప్రసన్న, బండారి రాజు, గజ్జల శ్రీనివాస్, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,బొప్ప కార్తీక్, పయ్యావుల నవీన్, తిప్పారపు మధు, కీర్తి రాజు, పొన్నం కృష్ణ,కుదుముల శ్రీహరి, సూదుల కిషన్,చెప్యాల గంగాధర్, తడాకావేణి బాబు, మారావేణి శ్రీశేలం, గౌరవేణి పర్శరాములు, బత్తిని సాగర్, ఎర్రోళ్ల కరుణాకర్, కటుకూరి తిరుపతి,దండ్ల సురేష్, ఉతక్కం అనిల్, కొమిరె విజయ్, చక్రాల ఆదర్శ, కుశల వంశీ, చక్రాల వినోద్, సాయి కృష్ణ, చలువల అనిల్,రాజ్ రెడ్డి, మహేష్ రెడ్డి తదితరులు పాలుగొన్నారు.

## అనధికార హెూర్డింగ్లను గుర్తించండి

**వరంగల్, నేటిధాత్రి:** అనధికార హెూర్డింగ్లను గుర్తించి క్రమబద్దీకరించాలని నగర మేయర్ గుండు సుధా రాణి ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక అధికారులతో వివిధ ప్రకటన ద్వారా వచ్చే ఆదాయంపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహా నగర పరిధిలో ఉన్న అన్ని ప్రకటనల పన్నులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అనధికార అడ్వర్టైజ్మెంట్ లను గుర్తించి క్రమబద్ధీకరించాలని అన్నారు. ప్రకటనల ద్వారా వచ్చే బల్దియా రాబడిపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.మునిసిపల్ బిల్డింగ్స్, యూనియన్ పోల్స్, కాంటీలివర్, లాలిపాప్స్ తదితర ప్రకటనల పన్నులు సకాలంలో



లో చెల్లించేలా చర్యలు చేపడుతూ, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అట్టి మొండి బకాయిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.జిడబ్ల్యుఎంసి పరిధిలో ఉన్న అన్ని హెూఆర్డింగ్స్ సర్వే చేసి అనుమతి లేకుండా హెూర్డింగ్లకు జరిమానాలు విధించాలని, సూచించారు.ప్రైవేట్ బిల్డింగ్స్ పై హెూర్డింగ్స్ లను గుర్తించి ప్రకటనల పన్ను వసూలు చేయాలని, బల్దియా హెూర్డింగ్ లపై ఇతరులు ప్రకటనలు చేయకుండా చూడాలని అన్నారు. వాణిజ్య దుకాణాల సైన్ బోర్డ్ లపై ఫీజులు వసూలు చేయాలన్నారు. ఈ సమీక్షలో పట్టణ ప్రణాళిక సిపి వెంకన్న, డిసిపి ప్రకాష్ రెడ్డి,ఏసీపీ భిక్షపతి, ఇంచార్జి ఏసిపిలు బషీర్, సుష్మ,తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు పనుల్లో వడ్డెరలకు రిజర్వేషన్లు కల్పించాలి

**సుబేదారి, నేటిదాత్రి:** రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ఉన్న వడ్డెరలకు ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ వడ్డెర యువ సేన సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఆలకుంట ఎల్లయ్య డిమాండ్ చేశారు మంగళవారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించి గ్రానైట్



క్వారీలను అప్పగించాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ లోని వడ్డెరలకు సంబంధించిన స్మశాన వాటికలను అన్యాక్రాంతం కాకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం చూడాలని ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వల్లెపు రాజు, పల్లపు బాబు, బొంత సారంగం, పల్లపు సాంబా రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ఏర్పాటులు పరిశీలన

**కరిమాబాద్, నేటిధాత్రి:** గణపతి నవరాత్రులు ఉత్సవం సందర్భంగా ఉర్సు రంగసముద్రంలో వినాయక నిమజ్జనం జరుగుతున్నందున అందులోని గుర్రపుడెక్కను నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో తీసివేసే పనులను 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించారు రాత్రి వేళల భక్తులకు ఇబ్బందులు కలుగ



కుండా మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపము ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.

## ఏఐసిసి కార్యదర్శిని జిల్లా నాయకులు

**కాటారం నేటిదాత్రి:** హైదరాబాదులో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశానికి విచ్చేసిన ఏఐసిసి కార్యదర్శి చల్ల వంశీచందర్ రెడ్డి,పీసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.డిసిసి వైస్ ప్రెసిడెంట్ గద్దె సమ్మిరెడ్డి,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య నాయక్, భూపాలపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ నాయక్ హైదరాబాదులోని



గాంధీ భవన్ లో కలిశారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Pri- ted at S.V. Offset Pri- ters, H.No. 7-1-133/3, Opp.New Bus Sta- d, Laxmipuram,Ha- amko- da, Wara- galUrba- 506001. Tela- ga- a State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Sta- d, Laxmipuram, Ha- amko- da, Wara- gal Urba- -506001. Tela- ga- a State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : - etidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999